

సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 16 నవంబరు 2022 బుధవారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 265




తెలుగు సినిమాకు సాంకేతికతను అద్దిన

## సాహస నిర్మాత కృష్ణ

సూపర్ స్టార్ కృష్ణకు చంద్రబాబు ఘన నివాళి

6 లో

నేటి నుంచి కర్నూలు జిల్లాలో

## చంద్రన్న పర్యటన

7 లో

సార్... సార్ అనడం తప్ప

# సాధించిందేంటి జగన్‌రెడ్డీ?

- యాక్షన్ ఆపి ప్రజా సమస్యలపై దృష్టిపెట్టండి ఆర్కే!
- అధికారం ఇచ్చింది ఇళ్లు కూల్చడానికా?
- ఉండవల్లి కొండపై యథేచ్ఛగా గ్రావెల్ దోపిడీ
- అధికారంలోకి వచ్చాక మంగళగిరి నియోజకవర్గంలో పేదలకు 10వేల ఇళ్లు
- ఉండవల్లి బాదుడే బాదుడులో టిడిపి యువనేత నారా లోకేష్

4



# ‘సైకో’ పాలన పోయి ‘సైకిల్’ పాలన రావాలి

- జగన్ ధనదాహానికి తెగుతున్న మహిళల తాళిబొట్లు
- రాష్ట్ర ఖజానాకు మించి తాడేపల్లి ప్యాలెస్‌కు ఆదాయం
- ‘మాటా-మంతి’ ద్వారా గ్రామీణ మహిళల్లో చైతన్యం
- మాటా-మంతి పోస్టర్‌ను ఆవిష్కరించిన వంగలపూడి అనిత

7 లో



# మహాపురుషుడి మైలురాళ్లు



## అవినీతికి వ్యతిరేకం

రెవిన్యూ శాఖలో
అవినీతిని వ్యతిరేకిస్తూ
సబ్ రిజిస్ట్రార్ ఉద్యోగానికి
రాజీనామా చేసిన
అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



### చదువుకుందాం

ప్రత్యేక కార్యక్రమం రూపొందించి
నాడే బడి మానేసిన 7 లక్షల మంది విద్యార్థులను
మళ్ళీ బడికి వచ్చేలా చేశారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్




ప్రజాస్వామ్యం ప్రజల సొత్తు.
బలహీన వర్గాలకు రక్షణ,
సంక్షేమం చూడాల్సిన
బాధ్యత ప్రభుత్వ వ్యవస్థది.
#100YearsOfNTR #NTRLivesOn


ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు
ఏమయ్యాయి పులివెందుల పులకేశి
?
130
98.4% హామీల అమలు అంటే ఇదేనా?
FAIL
ప్రభుత్వ ఉద్యోగులు
'సమాన పనికి-సమాన వేతనం' ప్రాతిపదికగా అవుట్ సోర్సింగ్ వారికి న్యాయం చేస్తాం.
నేడు
3 లక్షల మందికి పైగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను తొలగించారు. ఉన్న వారికి వేతనాలు కోత వేశారు.
ఉద్యోగులను నిట్టనిలువునా వంచించిన జగన్‌రెడ్డి

# సార్... సార్ అనడం తప్ప సాధించిందేంటి జగన్‌రెడ్డీ?

మంగళగిరి (చైతన్య రథం), నవంబర్ 15: సార్.. సార్.. సార్... అంటూ కేసుల మాఫీకోసం ప్రధాన మంత్రిని వేడుకోవడం తప్ప ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి రాష్ట్రానికి సాధించిందేమీ లేదని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎద్దేవా చేశారు. తాడేపల్లి మండలం ఉండ వల్లిలో మంగళవారం బాదుడే బాదుడే కార్యక్రమంలో భాగంగా విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ఎన్నికల ముందు పెద్దపెద్ద మాటలు చెప్పిన జగన్ నేడు ప్రధానమంత్రి ముందు మ్యావ్ మ్యావ్ అంటున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించడం మాని మా చిన్నాన్నని చంపాం... మాకు కేసులు ఉన్నాయి... మాఫీ చెయ్యండని ప్రధానిని దేబిరిస్తున్నారని అన్నారు. జగన్ రెడ్డికి పెద్దగా ఇంగ్లీష్ వస్తదని నేను అనుకోవటం లేదు, జగన్ రెడ్డి ఎక్కడ డిగ్రీ చేశాడో ఎవరికీ తెలియదు, అప్పట్లో టెన్త్ క్లాస్ పేపర్ లీకేజీ వీరుడు జగన్ రెడ్డి అని తూర్పారబట్టారు. మంగళగిరిలో ఎమ్మెల్యే ఆర్కే ని రెండు సార్లు గెలిపిస్తే ఆయన అభివృద్ధిని గాలికొదిలేసి ఇళ్లు కూల్చడంలో బిజీ అయ్యారని అన్నారు. భారీఎత్తున అవినీతికి పాల్పడుతూ చేలగట్లు వెంట తిరుగుతూ కుక్కలు, పశువులతో ఆడుతూ నిరాడంబర జీవితాన్ని గడుపుతున్నట్లుగా కమలాసన్ ను తలదన్నేలా నటిస్తున్నారని దుయ్యబట్టారు. ఉండవల్లి యస్సి కాలనీలో భారీఎత్తున అక్రమ క్వారీయింగ్ జరుగుతోంది, ఇది పూర్తిగా ఇల్లీగల్... చట్టాలు ఉల్లంఘించి అడ్డగోలుగా భారీగా మట్టి తవ్వకాలు సాగిస్తున్నారు, అడ్డుకున్న టిడిపి నాయకుడిపై పోలీసులు చేయచేసుకోవటం దారుణం, దీనిపై పోరాటం చేసి తీరుతామని తెలిపారు.



## గెలిచిన వెంటనే బట్టలుపెట్టి ఇళ్లపట్టాలు!

గెలిచిన వెంటనే ఇళ్ళ పట్టాలు ఇస్తానన్న ఎమ్మెల్యే ఆర్కే వందల సంఖ్యలో పేద ప్రజల ఇళ్లు కూల్చారని లోకేష్ పేర్కొన్నారు. 40 ఏళ్లుగా ఇరిగేషన్, అటవీ భూముల్లో నివసిస్తున్న వారికి రాబోయే ఎన్నికల్లో తాను గెలిచిన ఏడాదిలో బట్టలు పెట్టి ఇళ్ళ పట్టాలు ఇస్తానని చెప్పారు. అదేవిధంగా దేవుడి మాన్యం ప్రాంతంలో 48 గంటల్లోనే రోడ్డు వేయించి జంగిల్ క్లియరెన్స్ చేయిస్తానని తెలిపారు. గతంలో స్థలం కేటాయించినా మౌలిక సదుపాయాలు కల్పించలేక పోయామని, ఎండోమెంట్ భూముల్లో నివసిస్తున్న వారికి పట్టాలు ఇస్తానని చెప్పారు. మౌలిక సదుపాయాలు అన్ని పక్కాగా ఏర్పాటు చేసే బాధ్యత తనదని అన్నారు. ఉండవల్లి కొండపై యథేచ్ఛగా గ్రావెల్ దోపిడీ సాగుతోంది, అనుమతి ఇచ్చింది గోరంత... దోచింది కొండంత.. తాను గెలిచిన తర్వాత మంగళగిరి నియోజకవర్గంలో పేదలకు 10 వేల ఇళ్లు నిర్మిస్తానని లోకేష్ పేర్కొన్నారు.

## ఉండవల్లిలో బాదుడే బాదుడు

ఉండవల్లి గ్రామంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో యువనేత లోకేష్ పాల్గొన్నారు. పోలకమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల మరణిం చిన టిడిపి కార్యకర్తల ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యు లను పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడు తున్న కార్యకర్తలను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కరెంట్ బిల్లు ఎక్కువోచ్చిందని పెన్షన్ కట్ చేశారని, ఏడాది నుండి పెన్షన్ రావడం లేదంటూ వృద్ధురాలు హైమావతి లోకేష్ ఎదుట తన గోడు వెళ్లబోసుకుంది. ఇరిగేషన్ భూముల్లో నివసిస్తున్న వారికి ఇళ్ళ పట్టాలు ఇస్తానని చెప్పిన ఎమ్మెల్యే ఆర్కే మోసం చేసారని, కనీసం ఇప్పుడు తమను పలకరించదానికి రావడం లేదంటూ ఆవేదన వ్యక్తంచేశారు. అటవీ భూముల్లో ఉన్నవారికి ఇళ్ళపట్టాలు ఇస్తానన్నారు. మూడున్నర ఏళ్ళు అయినా హామీ నెరవేర్చలేదని స్థానికులు వాపోయారు.

## 400 కరెంట్ బిల్లు 3 వేలు అయింది!

రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీటి సమస్యల తో ఇబ్బంది పడుతున్నాం. చెత్త పన్ను కట్టాలని మున్సిపల్ అధికారులు వేధిస్తున్నారని ఉండవల్లి వాసులు తెలిపారు. 400 వచ్చే కరెంట్ బిల్లు 3000 వస్తుంది, మీ నాన్న సిఎంగా ఉన్నప్పుడు పండుగ కానుకలు ఇచ్చేవారు, ఇప్పుడు ఏమీ లేవు, గెలిచిన తర్వాత ఎమ్మెల్యే ఆర్కే మొహం ఎప్పుడూ చూడలేదు, పట్టాలు ఇస్తానని మోసం చేసాడని ఉండవల్లి కొండప్రాంత ప్రజలు లోకేష్ వద్ద తమ ఆవేదన వ్యక్తంచేశారు. దేవుడి మాన్యం ప్రాంతంలో నివసిస్తున్న వారికి అనేక సమస్యలు ఉన్నా అధికారులు కనీసం మా వైపు చూడటం లేదని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తాను విజయం సాధించిన వెంటనే అందరికీ పట్టాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.





# ఉండవల్లి వాసులకు అండగా లోకేష్






























# సూపర్ స్టార్ కృష్ణకు చంద్రబాబు ఘన నివాళి







హైదరాబాద్/ అమరావతి, నవంబరు 15 (చైతన్య రథం): ప్రముఖ సినీనటులు, సూపర్‌స్టార్ ఘట్టమనేని కృష్ణ పార్థీవ దేహానికి తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కృష్ణ కుమారుడు మహేష్‌బాబు సహా ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు. తెలుగు సినీ పరిశ్రమ ఓ దిగ్గజాన్ని కోల్పోయిందని చంద్రబాబు అన్నారు. తెలుగు సినీ పరిశ్రమలో మంచి మనిషిగా, నిర్మాతల హీరోగా, నటశేఖరుడిగా, సూపర్‌స్టార్‌గా పిలిపించు కున్న నటులు, మాజీ ఎంపీ కృష్ణ మరణం తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నటుడిగా, దర్శకుడిగా, స్టూడియో అధినేతగా, తెలుగు సినిమాకు తొలి సాంకేతికతను అద్దిన సాహస నిర్మాత కృష్ణ అని కొనియాడారు. టాలీవుడ్ జేమ్స్ బాండ్‌గా, విలక్షణ నటునిగా పేరున్న కృష్ణ మృతి సినీ రంగానికి తీరని లోటన్నారు. కృష్ణ మరణంతో ఒక అద్భుత సినీశకం ముగిసినట్లయిందని పేర్కొన్నారు. ఇటీవలే తల్లిని, ఇప్పుడు తండ్రిని కూడా కోల్పోయిన మహేష్‌బాబుకు తీరని వేదన మిగిలిందన్నారు. ఈ బాధ నుంచి మహేష్‌బాబు త్వరగా కోలుకునే మనోధైర్యాన్ని ఆయనకు ఇవ్వాలని భగవంతుని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కృష్ణ మృతికి చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు.

## సూపర్ స్టార్ కృష్ణ మృతి బాధాకరం: అచ్చెన్నాయుడు



సూపర్‌స్టార్ కృష్ణ మృతి బాధాకరమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కళామతల్లి నేడు తన ముద్దు బిడ్డను కోల్పోయిందని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నటుడు, నిర్మాత, దర్శకుడు, నిర్మాణ సంస్థ అధినేతగా తెలుగు సినిమా రంగంపై ఐదు దశాబ్దాల పాటు తనదైన ముద్ర వేశారన్నారు. కృష్ణ మరణం తెలుగు సినీ రంగానికి తీరనిలోటని పేర్కొన్నారు. ఆయన కుటుంబం సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కృష్ణ ఆత్మకు శాంతి చేకూరాలని అచ్చెన్నాయుడు దేవుడిని ప్రార్థించారు.

## సాహసానికే ఊపిరి ఘట్టమనేని కృష్ణ:
### - మాజీ ఎంపీ కంభంపాటి



సూపర్ స్టార్ ఘట్టమనేని కృష్ణ మృతి దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ మాజీ సభ్యులు కంభంపాటి రామమోహన్‌రావు తెలిపారు. నమ్మిన ఆదర్శాలకు జీవితాంతం కట్టుబడిన హీరో కృష్ణ అని, సినీ పరిశ్రమలో ఆయనలేని లోటు పూడ్చలేనిదని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నటనలో, వ్యక్తిత్వంలో ఆయనకు ఆయనే సాటని కొనియాడారు. తెలుగులో తొలి పూర్తి నిడివి కలర్, సినిమాస్కోప్, 70ఎంఎం సినిమాలు నిర్మించిన స్రష్ట అన్నారు. వందలాది సినిమా ఓలతో లక్షలాది సినీ కార్మికులకు ఉపాధి కల్పించిన ధన్యజీవి అని వివరించారు. నటుడిగా, నిర్మాతగా, స్టూడియో అధినేతగా కృష్ణ అధిరోహించని 'సింహాసనం' లేదన్నారు. కృష్ణ కుటుంబ సభ్యులకు, అభిమానులకు కంభంపాటి రామమోహన్ రావు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## టాలీవుడ్ జేమ్స్ బాండ్ కృష్ణ : కాలవ శ్రీనివాసులు



తెలుగు సినీ వినీలాకాశంలో దశాబ్దాలుగా మెరిసిన టాలీవుడ్ జేమ్స్ బాండ్ కృష్ణ అని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు కొనియాడారు. కృష్ణ మరణం పట్ల ఆయన ఒక ప్రకటనలో తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. నటుడిగా, నిర్మాత గా అనేక ప్రయోగాలు చేసిన సాహసిగా పేర్కొన్నారు. ఆయన సినీ ప్రయాణం స్ఫూర్తిదాయకమన్నారు. తెలుగుచిత్ర జగత్తులో ఉన్నత శిఖరాలకు ఎదిగిన నటశేఖరుడని, నటవిశ్వరూపంతో పాటు తన మంచితనంతో లక్షలాది మంది అభిమానులను సంపాదించుకున్నారని వివరించారు. సూపర్ స్టార్ కృష్ణ మృతి పట్ల సంతాపం ప్రకటించారు. వెంటవెంటనే తలిదండ్రులను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న నవతరం సూపర్‌స్టార్ మహేష్‌బాబు కుటుంబానికి కాలవ శ్రీనివాసులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఎన్నో ప్రయోగాలు చేసిన సూపర్ స్టార్
### -నారా లోకేష్



సూపర్‌స్టార్ కృష్ణ సినిమారంగంలో ఎన్నో ప్రయోగాలుచేసి విజయాలు సాధించారని టీడీపీ జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కొనియాడారు. కృష్ణ మృతికి మంగళవారం ఆయన ఒక ప్రకటనలో సంతా పం తెలిపారు. విభిన్న పాత్రలు పోషించడంతోపాటు వేగంగా సినిమాలు పూర్తి చేయడంలో రికార్డులు సృష్టించిన ఘనుడన్నారు. నేటి సినీరంగం ఎదుర్కుంటున్న ఒడిదుడుకుల నుంచి బయటపడేందుకు ఆయన ఒక మార్గదర్శకుడిగా పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆదేవుడ్ని ప్రార్థిస్తున్నానన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు లోకేష్ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## కళామతల్లి ముద్దుబిడ్డ ఘట్టమనేని కృష్ణ: నందమూరి బాలకృష్ణ



నటనలో కిరీటి, సాహసానికే మారుపేరు,సాంకేతికతలో అసాధ్యుడు, స్వయం కృషితో ఎదిగిన సూపర్‌స్టార్,అపర దానకర్ణుడు ఘట్టమనేని కృష్ణ అని ప్రముఖ సినిమా హీరో,హిందూపూరం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ కొనియాడారు. కళామతల్లి ముద్దుబిడ్డ ఘట్టమనేని అని ఆయన ఒకప్రకటనలో పేర్కొన్నారు. తెలుగులో కౌబాయ్ సినిమాలకు ఆద్యుడు, గూఢచారి(సీక్రెట్ ఏజెంట్) సినిమాల్లో ఘనాపాఠి, సాంఘిక, జానపద, పౌరాణిక, చారిత్రక పాత్రల్లో విశేష ప్రతిభను కనపరిచన నటుడని తెలిపారు. వర్ధమాన నటులకు, కళాకారులకు ఆదర్శప్రాయుడు కృష్ణ అన్నారు. ఆయనలేని లోటు తీర్చలేనిదని, సూపర్‌స్టార్ కృష్ణ మృతితో తెలుగు సినీపరిశ్రమ పెద్దదిక్కును కోల్పోయిందని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కృష్ణ కుటుంబ సభ్యులకు,అభిమానులకు బాలకృష్ణ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# 'సైకో' పాలన పోయి 'సైకిల్' పాలన రావాలి

● జగన్ ధనదాహానికి తెగుతున్న మహిళల తాళిబొట్లు ● రాష్ట్ర ఖజనాకు మించి తాడేపల్లి ప్యాలెస్‌కు ఆదాయం

● 'మాటా-మంతి' ద్వారా గ్రామీణ మహిళల్లో చైతన్యం ● మాటా-మంతి పోస్టర్‌ను ఆవిష్కరించిన వంగలపూడి అనిత

**అమరావతి, నవంబరు 15(చైతన్యరథం):** 'సైకో' పాలన పోయి 'సైకిల్' పాలన రావాలన్న ఆకాంక్షను తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత వ్యక్తం చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆమె 'మాటా-మంతి' పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు జగన్‌రెడ్డిని నమ్మి ఒటేసి మోసపోయారన్నారు. ఆమె మాటలు యధాతథంగా...జగన్‌రెడ్డి వలలో పడి రాష్ట్ర మహిళలు అన్ని విధాల మోసపోయారు. రాష్ట్రంలో మహిళలు ఆర్థిక, మానసిక హింసికు గురౌతున్నారు. జగన్‌కు ధన పిశాచి ఆవహించిందా అనే అనుమానం కలుగుతోంది. ఉచ్చ నీచాలు మరచి ఆడబిడ్డలనే కనికరం లేకుండా వ్యవహరిస్తున్నారు. జగన్మోహన్ రెడ్డిని ఎన్నికలకు ముందు ఎక్కువగా ఆదరించింది మహిళలే. ప్రస్తుతం మహిళలను టార్గెట్‌చేసి హింసిస్తున్నారు. ఎన్నికలకు ముందు నోరారా 'అన్నా' అని పిలిన మహిళల నోరు నేడు మూయిస్తున్నారు. తమ కన్నీళ్లలో జగన్‌రెడ్డి కొట్టుకు పోవాలని మహిళలు శాపనార్థాలు పెడుతున్నారు. రాష్ట్రంలో పూటకో అత్యాచారం జరుగుతుంటే దిశ చట్టం ఏమైంది? చట్టమే లేకుండా ఆర్భాటంగా పోలీసు స్టేషన్‌లను ఏర్పాటు చేశారు. ఈ రోజుకీ దిశా చట్టపరంగా ఒక్క కేసు కూడా నమోదు చేయ లేదు. రాష్ట్రంలో రోజురోజుకు నేరాలు పెరిగిపోతున్నాయి. మహిళా కమిషన్‌కు అత్యాచారాలు, హత్యలు జరిగిన వివరాల బుక్‌ను ఇచ్చాం. సమాచారం ఇచ్చినా మహిళా కమిషన్‌లో చలనం లేదు. జగన్‌ను,ఆయన సతీమణిని ఎవరైనఏమైనా అంటే మాత్రం డీజీపీ మహిళా కమిషన్ కార్యాలయం మెట్లెక్కి ఫిర్యాదు చేస్తారు.పదిరోజుల క్రితం విజయవాడలో ఓ మైనర్ బాలికపై అత్యాచారం జరిగింది. తాడేపల్లికి మూడు కిలో మీటర్ల దూరంలో సంఘటన జరిగినా రక్షించుకోలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. రావికమతం మండలంలో ఇద్దరు పిల్లల తల్లిపై గ్యాంగ్‌రేప్ జరిగింది.మైనర్‌లు నలుగురు కలిసి అత్యాచారం చేశారు. చర్యలు మాత్రంశూన్యం.దేశంలోని నేరాల్లో 70శాతం ఘోరాలు నేరాలు మద్యం మత్తులో జరిగినవే. ఎన్నికలకు ముందు రాష్ట్రంలో మద్యాన్ని అరికడతానని ఉత్తర ప్రగల్భాలు పలికిన జగన్మోహన్‌రెడ్డి మహిళలను నమ్మించి మోసం చేశాడు. అమ్మఒడి, ఆసరా, 45 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తారని మహిళలు జగన్‌కు ఓట్లు వేయలేదు. కేవలం సంపూర్ణ మద్యపాన నిషేదం విధిస్తామని చెబితేనే ఓట్లేశారు.



## జగన్‌రెడ్డి ధనదాహానికి బలవుతున్న ఆడబిడ్డలు

జగన్మోహన్‌రెడ్డి ధనదాహానికి ఆడబిడ్డలు బలవుతున్నారు. సామూహిక అత్యాచారానికి పాల్పడిన వెంకటరెడ్డి అనే వ్యక్తిని ఇంతవరకు పట్టుకోలేదు. కాబోయే భర్తతో వస్తున్నా రక్షణలేని పరిస్థితులు నేడున్నాయి.మద్యంమత్తులో పైశాచిక వాంఛ బయటికి వస్తోంది. ఘోరాలు,నేరాలకు పాల్పడుతున్నారు.అనేక మంది జే బ్రాండ్స్, గంజాయి, డ్రగ్స్‌కు అలవాటుపడ్డారు. ఉమ్మడి కర్నూలుజిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఒకవ్యక్తి తన తల్లిపైనే అఘాయిత్యం చేయబోయాడు.తాగిన మత్తులో తల్లికి, చెల్లికి, ముసలివాళ్లకి, వికలాంగురాలికి కూడా తేడా లేకుండా వీరు పైశాచిక ఆనందం పొందుతున్నారు. సీఎంగా ఉన్న జగన్ ఏం చేస్తున్నారు? రేపల్లె నియోజకవర్గంలో రైల్వేస్టేషన్‌లోనే ఒక అమ్మాయిపై అత్యాచారం జరిగితే చర్యలులేవు. అనూషను కిరాతకంగా చంపితే పోలీసులు ఆత్మహత్యగా చిత్రీరించారు. అనూష, తేజశ్వినీ, శ్రీలక్ష్మి, రమ్య, స్నేహలతలను హత్యచేస్తే ఒక్కకేసూ ఛేదించలేదు.ఎన్ని బెవరేజెస్‌లను,ఎన్ని డిస్టలరీలను మూయించారో చెప్పాలి. ఎన్ని బ్రాండ్లను తగ్గించారు? నాటుసారాను తగ్గించారా?అని మహిళలు గడపగడపకు వెళ్లే వైసీపీ నాయకులను అడిగితే ఏం సమాధానం చెబుతారు? దేశంలోని అన్ని లిక్కర్‌బ్రాండ్లని మన రాష్ట్రంలో బ్యాన్ చేశారు. లోకల్ బ్రాండైన జే బ్రాండ్‌ని తీసు కొచ్చారు. క్వాలిటీ పెంచారా?రేటు తగ్గించారా? లేదు. దరిద్రమైన క్వాలిటీ. విషపూరిత పదార్థాలు అందులో ఉన్నాయని ల్యాబ్ రిపోర్టులువచ్చాయి.గవర్నమెంటు ఏరోజున స్పందించ లేదు. 5రూపాయలకు తయారు చేసిన విస్కీ బాటిల్‌ను 125 రూపాయలకు అమ్ముతున్నారు. కల్తీ మద్యం బారినపడి చనిపోయినవారి సంఖ్య కరోనాతో చనిపోయినవారి కంటే ఎక్కువగాఉంది.మద్యం షాపులలో ఎందుకు నగదులావాదేవీలను ప్రవేశపెట్టడంలేదు? డిజిటల్ మార్కెటింగ్‌ను మద్యం షాపుల్లో పెట్టిస్తామని చెప్పి సంవత్సరం అయింది. ఇంతవరకు అమలు చేయలేదు. ఇళ్లలో భర్తలు తాగుడుకు బానిసైనా, నిరుద్యోగులు ఉన్నా అందుకు ఓటేసి కుర్చీపై కూర్చోబెట్టిన జగనే కారణం. మహిళ లు తమపిల్లల్ని పోషించుకోలేకున్నారు.ధరలు విపరీతంగా పెరిగాయి. అయినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదు.

## రాష్ట్ర ఖజనాకు చేరే ఆదాయం కన్నా తాడేపల్లి ప్యాలెస్‌కు చేరేదే ఎక్కువ

రాష్ట్ర ఖజనాకు చేరే ఆదాయం కన్నా తాడేపల్లి ప్యాలెస్ కు చేరే ఆదాయం ఎక్కువ. గ్రామా గ్రామానికి వెళ్లి మాటా-మంతి కార్యక్రమం ద్వారా మహిళలను చైతన్యపరుస్తాం. ప్రతి మహిళకు న్యాయం జరగాలన్న నినాదంతో ముందుకుళ్తాం. జగన్ చేస్తున్న మోసాల్ని ప్రతి మహిళ గ్రహించాలి. చంద్రబాబుహయాంలో మహిళలు ఎలా ఉన్నారు, ఇప్పుడు ఎలా ఉన్నారు? అనే విషయాలను గ్రహించాలి. జగన్ ప్రభుత్వంలో మహిళల పరిస్థితి ఘోరాతి ఘోరంగా మారింది. మహిళలకు కావాల్సిన సంక్షేమ పథకాలను వారే కోరుకుంటూ తెలుగుదేశం మ్యానిఫెస్టోను తయారు చేసుకునే విధానం తెస్తాం. గ్రామాల్లోని ప్రతి మహిళ వద్ద నుండి సమాచారం సేకరించి మా మ్యానిఫెస్టోలో పొందుపరుస్తామని వంగల పూడి అనిత అన్నారు.

# నేటి నుంచి చంద్రబాబు కర్నూలు జిల్లా పర్యటన

### 3 రోజులు రోడ్ షోలలో పాల్గొననున్న టీడీపీ అధినేత

**అమరావతి, నవంబరు 15(చైతన్యరథం):** తెలుగు దేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, ఏపీ శాసన సభ ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు ఈ నెల 16వ తేదీ బుధవారం నుంచి 18వ తేదీ వరకు మూడు రోజుల పాటు కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు. బుధవారం ఉదయం 11గంటలకు హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయం నుంచి బయలుదేరతారు. 11.45కి కర్నూలు విమానా శ్రయానికి చేరుకుంటారు. సాయంత్రం 4 గంటలకు పత్తికొండలోని ఎన్టీఆర్ సర్కిల్‌కు చేరుకుంటారు. 5.30 గంటల వరకు రోడ్‌షోలో పాల్గొంటారు. పత్తికొండ కోరమాండల్ ఫర్టిలైజర్స్ ప్రాంతంలో బహిరంగ సభలో ప్రసంగిస్తారు.రాత్రికి ఆదోనిలో చేకూరి ఫంక్షన్‌హాల్‌కు చేరుకుని, అక్కడే బసచేస్తారు.

17వ తేది ఉదయం ఆదోనిలో రోడ్ షోలో పాల్గొంటారు. మధ్యాహ్ననానికి అక్కడ ఆర్ట్స్ కాలేజీ వద్దకు చేరుకుని, అక్కడ బహిరంగ సభలో ప్రసంగిస్తారు. సభ ముగిసిన తరువాత బయ లుదేరి మధ్యాహ్నం 1.30గంటలకు ఎమ్మిగనూరు మండలంలోని చెన్నాపురం చేరుకుంటారు. అక్కడ నుంచి మధ్యాహ్నం 2.30 గంటలకు వెంకటాపురం చేరుకుంటారు. సాయంత్రం 5 గంటల వరకు ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్, అన్నమయ్య సర్కిల్, శివ సర్కిల్, సోమప్ప సర్కిల్, శ్రీనివాస సర్కిల్, సోమేశ్వర సర్కిల్ ప్రాంతాల్లో రోడ్‌షోలో పాల్గొంటారు. తరువాత ఎమ్మిగనూరు చేరుకుని అక్కడ బహిరంగసభలో ప్రసంగిస్తారు. రాత్రికి కర్నూలు చేరుకుని అక్కడ మౌర్య హొటల్‌లో బసచేస్తారు. 18వ తేదీ సాయంత్రం 3 గంటలకు కర్నూలులోనిపార్టీ జిల్లాకార్యాలయానికి వెళతారు. 3.30 గంటలకు అక్కడ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. ఆ తరువాత సాయంత్రం 4.30 గంటలకు కర్నూలు విమానాశ్రయానికి చేరు కుని, అక్కడ నుంచి విమానంలో 5.40గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ నుంచి చంద్రబాబు నాయుడు సాయంత్రం 6.30 గంటలకు తాడేపల్లి మండలం ఉండవల్లిలోని తన నివాసానికి వెళతారు.

# దళితద్రోహి జగన్‌రెడ్డిని ఇంటికి సాగనంపాలి!

- 24నుంచి రాష్ట్రవ్యాప్తంగా దళిత సమరభేరి ర్యాలీలు
- రాజకీయ కక్షసాధింపు కోసం ఎస్సీ,ఎస్టీ చట్టం దుర్వినియోగం
- టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎస్ రాజు



కర్నూలు (చైతన్యరథం), నవంబర్ 15: ఎస్సీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి నేడు దళిత వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ దారుణంగా మోసగిస్తున్నారని, రాష్ట్రంలోని దళితులంతా ఒక్కటై దళితద్రోహి జగన్‌రెడ్డిని ఇంటికి సాగనంపాలని టీడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎస్ రాజు పిలుపునిచ్చారు. తెలుగుదేశంపార్టీ జోన్-5(కర్నూలు,నంద్యాల, కడప, అనంతపురం, హిందూపురం) ఎస్సీ సెల్ కార్యవర్గ సమావేశం కర్నూలు దేవిఫంక్షన్ హాలులో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎంఎస్ రాజు మాట్లాడుతూ... గత టిడిపి ప్రభుత్వ హాయంలో దళితుల అభివృద్ధికోసం చంద్రబాబు అమలుచేసిన 29పథకాలను రద్దుచేటం, ఎస్సీ కార్పోరేషన్ నిధులను ఇతరఅవసరాలకు మళ్లించటం దారుణమని తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అమలుకావటం లేదని,రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారన్నారు. అందువల్లే రాష్ట్రంలో దళిత జడ్జిలకు, వైద్యులు, మహిళలు, ఉద్యోగులు, చివరకు దళితుల భూములకు కూడా రక్షణ లేకుండా పోయిందన్నారు. దళితుల రక్షణకోసం రూపొందించిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని జగన్మోహన్‌రెడ్డి రాజకీయ కక్షసాధింపు కోసం ఉపయోగిస్తూ ఎస్సీల పైనే ఎస్సీ, ఎస్టీ యాక్ట్ ప్రయోగిస్తూ చట్టాన్ని దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. దళిత ద్రోహి జగన్‌మోహన్‌రెడ్డి నియంతృత్వ పాలనను సాగనంపేందుకు టిడిపి ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో దళిత సమరభేరి ర్యాలీలను జోన్ల వారీగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 24న తిరుపతి, 28న కాకినాడ, వచ్చేనెల 5న విజయవాడ,7న విశాఖపట్టణం,12న అనంతపురంలలో ర్యాలీలు నిర్వహిస్తామని తెలిపారు.



ఈ ర్యాలీల్లో వేలా దిమంది దళితులు హాజరై సంఘీభావం తెలపాలని, సంక్రాంత్రి తర్వాత జై భీం, జై టీడీపీ అనే నిరంతర కార్యక్రమాన్ని మొదలుపెట్టి దళిత వాడలలోని ప్రత ఇంటికి వెళ్లి జగన్‌రెడ్డి దళిత వ్యతిరేక విధానాలను ప్రచారంచేస్తామని చెప్పారు. దళితులను చైతన్యపరచి దళితద్రోహి జగన్‌రెడ్డిని గద్దె దించేవరకు పోరాటం కొనసాగిస్తామని, చంద్రబాబునాయుడు మరోమారు ముఖ్యమంత్రి అయితేనే దళితులకు న్యాయం జరుగు తుందని ఎంఎస్ రాజు పేర్కొన్నారు. కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షులు సోమిశెట్టి వేంకటేశ్వర్లు, కర్నూలు నియోజకవర్గ ఇన్‌చార్జి టిజి భరత్ నేతృత్వంలో నిర్వహించిన ఈ సమావేశంలో కర్నూలు జిల్లా టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు దరూరు జేమ్స్, నంద్యాల జిల్లా టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు దామోదరం నాగశేషులు, కడప జిల్లా టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు జి.మల్లేష్, అనంతపురం జిల్లా టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగరాజు, హిందూపురం పార్లమెంట్ టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కోడూరి అఖిల్,టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంభూపాల్‌రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు కైలాష్, జయసూర్య, రాజశేఖర్, రెడ్డిపోగు బహారాన్న, జిల్లాటిడిపి నాయకులు వై.నర్సింహులు, బొగ్గుల ప్రవీణ్,ఉయ్యాలవాడ రమేశ్,దరూరు రాం ప్రకాష్, కె.శివ కుమార్, మందా అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరి సిఐడి కార్యాలయంలో టివి 5 మూర్తి విచారణ

- రేపు కూడా హాజరుకావాలని సిఐడి పోలీసుల సమాచారం
- ఇది కక్ష సాధింపులో భాగమేనన్న నక్కా ఆనంద్‌బాబు



అమరావతి (చైతన్యరథం), నవంబర్ 15: ఎపిసిఐడి రాజద్రోహం కేసులో ఇరికించిన టివి 5 మూర్తి మంగళవారం మంగళగిరిలోని సిఐడి కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. ఉదయం నుంచి సాయంత్ర వరకు సుదీర్ఘంగా ఆయనను సిఐడి పోలీసులు విచారించారు. సాయంత్రం 5గంటల లోపు విచారణ ముగించాలని హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ సీఐడీ పోలీసులు పట్టించుకోకుండా సాయంత్రం 6గంటల వరకు కూడా కార్యాలయంలోనే ఉంచారు. ఉదయం 11.30 గంటలకు మూర్తి సిఐడి విచారణకు హాజరయ్యారు. రేపు మరోసారి విచారణకు హాజరుకావాలని సిఐడి అధికారులు టీవీ5 మూర్తికి సమాచారమిచ్చారు. మూర్తి తరపు అడ్వకేట్లు ఉమేష్‌చంద్ర, లక్ష్మీనారాయణ సమక్షంలో విచారణ కొనసాగింది. టీవీ5 మూర్తికి సంఘీభావంగా టీడీపీ శ్రేణులు, విపక్ష పార్టీలు, జర్నలిస్టులు, ప్రజాసంఘాలనేతలు పెద్దఎత్తున సిఐడి కార్యాలయం వద్దకు తరలివచ్చారు. టివి 5 మూర్తిపై సిఐడి వేధింపులు దారుణమని మాజీమంత్రి నక్కా ఆనంద్ బాబు అన్నారు. మంగళగిరిలోని సిఐడి కార్యాలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో మీడియా ఫోర్త్ పిల్లర్ లాంటిది, అందులోనూ టీవీ 5 ఈ ప్రభుత్వ దుర్మార్గాలను ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను ప్రజలపక్షాన నిలదీస్తోంది. దీంతో కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే టీవీ 5 రిపోర్టర్ మూర్తిని విచారణ పేరుతో ఇబ్బందులు కి గురి చేస్తున్నారన్నారు. ఇప్పటివరకు టిడిపి నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి ఇబ్బందులు పెట్టారు. ఇప్పుడు మీడియా పై దాడి మొదలు పెట్టారు. ఇది ప్రజాస్వామ్యంలో మంచిపద్ధతి కాదని ఆనంద్ బాబు హితవు పలికారు.

# మంగళగిరిపై ఎమ్మెల్యే ఆర్కే కక్షగట్టారు!

- దోచుకోవటం,దాచుకోవడం తప్ప అభివృద్ధి శూన్యం
- బాదుడే బాదుడులో టిడిపినేతలు ధనుంజయరావు, దుర్గారావు



మంగళగిరి(చైతన్యరథం), నవంబర్ 15: మంగళ గిరి పట్టణ 8వ వార్డు డాక్టర్ ఆంజనేయ కాలనీలో నందమూరి తారకరామారావు విగ్రహం వద్ద నుండి మంగళవారం బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహిం చారు. ఆర్టీసీ, విద్యుత్ చార్జీలతో పాటు నిత్యావసర ధరల పెంపు, చెత్త పన్ను, ఇంటి పన్ను తదితర పన్నులు పేరుతో ప్రతి కుటుంబం నుంచి ఏడాదికి సుమారు లక్షరూపాయలు వరకు జగన్‌రెడ్డి ప్రభుత్వం దోచుకుంటూ.. ప్రజల్ని పీకు తింటోందని నేతలు దుయ్యబట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై రూపొందించిన కరపత్రాలను, తెలుగుదేశంపార్టీ పట్టణ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. రాష్ట్ర తెలుగుదేశంపార్టీ బీసీ



సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, పట్టణ తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గా రావు మాట్లాడుతూ.. 1500 ఓటింగ్ ఉన్న ఇప్పటం గ్రామానికి 6 కోట్లు ఇచ్చానని ఫ్లెక్సీలు పెట్టుకున్న ఆళ్ళ రామకృష్ణారెడ్డి 1800 ఓటింగ్ ఉన్న మంగళగిరి పట్టణ ఎనిమిదో వార్డుకు రూపాయి కూడా ఇవ్వక పోవడం దారుణమన్నారు. ఆళ్ల రామకృష్ణారెడ్డి మంగ ళగిరి పట్టణంపై కక్షకట్టారు, పట్టణంలోని ఏ వార్డులో కూడా ఒక సీసీ రోడ్డు నిర్మాణం కూడా చేయలేని దుస్థితిలో ఆర్కే ఉన్నారన్నారు. టిడ్కో గృహాల లబ్ధిదా రుల లిస్టును ఆళ్ల రామకృష్ణారెడ్డి తారుమారు చేయ డంవల్లే ఫైనల్ లిస్టును విడుదల చేయడం లేదన్నారు. అన్ని అర్హతలు ఉన్నా, కొంతమంది టిడిపివారి పేర్లను తీసేసి ఆర్కే కక్షసాధింపులకు పాల్పడ్డారని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మంగళగిరి నియోజక వర్గంలో నారా లోకేష్ భారీ మెజారిటీతో విజయం సాధించటం తథ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గుంటూరుపార్లమెంటరీ ప్రధాన కార్య దర్శి పోతినేని శ్రీనివాసరావు, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి శ్రీమతి తమ్మిశెట్టి జానకి దేవి, నియోజకవర్గ నాయకులతోపాటు,పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి, ఎనిమిదో వార్డ్ అధ్యక్ష కార్యదర్శులు అలుగురి రాజశేఖర్, జొన్నాదుల నాగ మల్లేశ్వరరావు,పట్టణ బీసీసెల్ అధ్యక్షులు వాకా మాధ వరావు, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని, నియోజకవర్గ టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి గోసాల రాఘవ,కార్యనిర్వహణ కార్యదర్శులు చింతా వెంకటే శ్వరావు, చందోలు కిరణ్‌కుమార్, పట్టణ కమిటీ కార్య నిర్వహణ కార్యదర్శులు కొదమల సైమన్, కారంపూడి చిరంజీవి, నలగొండ పరమేశ్వరరావు, పట్టణ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు ఉపాధ్యక్షుడు సింహాద్రి రామారావు , పట్టణ మహిళా కమిటీ ఉపాధ్యక్షురాలు కానూరి నాగలక్ష్మి, కార్యదర్శులు కేసనం అరుణకుమారి, సార మేకల మాధవి, నియోజకవర్గ అంగన్వాడి కార్య నిర్మాణ కార్యదర్శి గోవాడ వెంకటలక్ష్మి, దివి లక్ష్మీ, పట్టణ బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి ఒడిశా నరేష్, సీనియర్ తెలుగుదేశంపార్టీ నాయకులు అలు గూరి వీరాంజనేయులు, చల్ల సత్యనారాయణ తిరుమ లశెట్టి హనుమంతరావు, గద్దె శ్రీమన్నారాయణ, తిరు వీధుల అరుణబాబు, వంగర సదాశివరావు, షేక్ హు స్సేన్ కొత్తపేట, తిరువీధుల తిరుపతిరావు, బండారు సీతారామయ్య, దివి శ్రీనివాసరావు, చింత క్రింది నాగ మల్లేశ్వరరావు, పెంద్ర పరమేష్, నూతక్కి మోహన్రావు ,అవ్వారు శివపార్వతి, రావిరాళ్ల లక్ష్మి, పుట్ట తిరు పతయ్య,వాసిరెడ్డి ప్రసాదరావు పాల్గొన్నారు.

## తెలుగు సినీ పరిశ్రమకే ధ్రువతార సూపర్‌స్టార్ కృష్ణ

### ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసిన కాసాని జ్ఞానేశ్వర్

హైదరాబాద్ (చైతన్యరథం), నవంబర్ 15: సూప ర్‌స్టార్ కృష్ణ తెలుగు సినీ పరిశ్రమకే ధ్రువతార... గొప్ప నటుడు, వితరణశీలి, తన సినిమాలతో వచ్చే లాభాలను విపత్తు



బాధిత ప్రజలను ఆదుకోడానికి వెచ్చించిన వదాన్యుడని టి.టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ కొనియాడారు. కృష్ణ మృతిపట్ల ఆయన సం తాపం వ్యక్తం చేస్తూ... వందలాది సినిమాల్లో నటించి లక్షలాది సినీ కార్మికులకు పని కల్పించిన మహనీ యుడు కృష్ణ, సాంకేతికంగా తెలుగు సినీపరిశ్రమ ఖ్యాతిని పెంచిన దిగ్గజమని అన్నారు. ఆయన మృతి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తీరనిలోటు. కృష్ణ కుటుంబ సభ్యులకు, కృష్ణ అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**తెలంగాణ టిడిపి నేతల సంతాపం**

ప్రముఖ సినీనటుడు ఘట్టమనేని కృష్ణ మృతి పట్ల టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, అరవింద్ కుమార్ గౌడ్, బక్కని నర్సింహులు తీవ్ర దిగ్భ్రాంతిని, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. 350కి పైగా సినిమాల్లో నటించడం కృష్ణగారి ప్రజా దరణకు నిదర్శనం. కళాకారుడంటే కళతో పాటు ప్రజల పట్ల బాధ్యత ఉండాలని, ఆపన్నులకు సేవలు అందించాలన్న ఎన్టీఆర్ ఆదర్శాన్ని ఆచరించి చూపిన మానవతా వాది అని అన్నారు. సూపర్ స్టార్ కృష్ణ మృతితో తెలుగు చలనచిత్ర పరిశ్రమ పెద్దదిక్కును కోల్పోయింది. ఆయన కుటుంబ సభ్యులకు, కృష్ణ అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## నేడు తిరువూరులో 'బాదుడే బాదుడు వ్యాపారస్థుడికి వీర బాదుడు' ప్రారంభం

- వ్యాపారస్థుడికి అండగా తెలుగు వాణిజ్య విభాగం
- రాష్ట్ర అధ్యక్షులు దూండి రాకేష్



అమరావతి, నవంబరు 15(చైతన్యరథం): వ్యాపార స్థుడికి అండగా తెలుగు వాణిజ్య విభాగం ఉంటుంద ని ఆవిభాగం రాష్ట్ర అధ్యక్షులు దూండి రాకేష్ భరోసా ఇచ్చా రు. వ్యాపారస్థులపై ఈ ప్రభు త్వం అవలంబిస్తున్న తీరుకు నిరసన తెలుపుతూ 'బాదుడే బాదుడు వ్యాపారస్థుడికి వీర బాదుడు' అనే కార్యక్రమాన్నిఈ నెల 16వ తేదీ సాయంత్రం తిరువూరు నుంచి ప్రారంభించ నున్నట్లు ఆయన తెలిపారు. తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు తెలుగు వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో ఈనూతన కార్యక్రమానికి శ్రీకా రం చుట్టనున్నట్లు తెలిపారు. వ్యాపారస్థులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని దూండి రాకేష్ కోరారు.

# రాక్షసపాలనకు చరమగీతం పాడాల్సిన సమయం వచ్చింది!

## సెయింట్ లూయిస్ మీట్ అండ్ గ్రీట్‌లో శ్రీనివాసులురెడ్డి



సెయింట్ లూయిస్(యుఎస్ఏ): రాష్ట్రంలో రాక్షస పాలన అంతమొందించాల్సిన సమయం ఆసన్నమైం దని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు,కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు ఆర్.శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. అమెరి కాలోని సెయింట్ లూయిస్‌లో శ్రీనివాసుల రెడ్డితో ప్రవాసాంధ్రుల మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడు తూ... రాష్ట్రంలో జగన్‌రెడ్డి రాక్షస పాలనను అంత మొందించి, తాము పుట్టిన గడ్డను ప్రవాసాంధ్రులు కాపాడుకోవాలన్నారు. సైకో జగన్‌రెడ్డి పాలనలో తెలు గుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసు లు బనాయించి రాక్షసానందం పొందుతున్నారని దుయ్యబట్టారు. కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చారన్నారు. ఇప్పటికైనా విద్యావంతులు, మేధావులు,ప్రవాసాంధ్రులు ప్రతిఒక్కరూ మేల్కొని తాము పుట్టిన రక్షించుకునేందుకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కిషోర్ యార్లగడ్డ, వేణుగోపాల్‌రెడ్డి చెంచు, రవి పోట్ల, కిషోర్ యరపోతిన, రజనీకాంత్ గంగవరపు, డాక్టర్ చదలవాడ, డాక్టర్ రామారావు, ఎన్ఆర్ఐ టీడీపీ సెయింట్ లూయిస్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రవాసాంధ్రులు పెద్దఎత్తున పాల్గొన్నారు.





# యుఎస్ఏ ఎన్ఆర్ఐ టిడిపి మహిళా విభాగం అధ్యక్షురాలిగా శివాని

అమరావతి(చైతన్యరథం), నవంబర్ 15: తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఎన్ఆర్ఐ టిడిపి మహిళా విభాగం ఎగ్జిక్యూటివ్ కమిటీని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. అధ్యక్షురాలిగా శివాని జాగర్లమూడి, ఉపాధ్యక్షురాలిగా లక్ష్మి రాయపాటి, ప్రధాన కార్యదర్శిగా కృష్ణప్రియ అడుసుమిల్లి, ట్రెజరర్‌గా రమ కొండపల్లి, రీజనల్ కోఆర్డినేటర్‌గా సాయిసుధ పాలడుగు, సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా సారూప్య భాష్యం, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా మానుకొండ సుష్మ, గుంటు కృష్ణచరిత నియమితులయ్యారు. నూతనంగా నియమితులైన ఎగ్జిక్యూటివ్ కమిటీ పార్టీ సభ్యత్వ నమోదుతోపాటు యుఎస్ఏలో పార్టీ అభివృద్ధికి తమవంతు కృషిచేయాలని అచ్చెన్నాయుడు కోరారు.



శివాని జాగర్లమూడి



లక్ష్మి రాయపాటి



కృష్ణప్రియ అడుసుమిల్లి



రమ కొండపల్లి



సాయిసుధ పాలడుగు



సారూప్య భాష్యం

# చంద్రబాబు సిఎం అయితేనే రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి

## పెన్సిల్వేనియా మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవిబి రాజేంద్రప్రసాద్



పెన్సిల్వేనియా(యుఎస్ఎ): రాష్ట్రంలో తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే ఆంధ్రప్రదేశ్ సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవిబి రాజేంద్రప్రసాద్ అన్నారు. ఉత్తర అమెరికాలోని పెన్సిల్వేనియా రాష్ట్రం మాల్వేర్న్ నగరంలో ఫిలడెల్ఫియా ఎన్నారై టిడిపి ఆధ్వర్యాన నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవిబి రాజేంద్రప్రసాద్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం ఆంధ్రరాష్ట్రంలో అరాచకశక్తులు రాజ్యమేలుతుండటంతో అభివృద్ధి కనుమరుగై పోయిందని అన్నారు. జన్మభూమి రుణం తీర్చుకోవడం కోసం ప్రతి ఒక్క ఎన్నారై టిడిపి సభ్యుడు నడుం బిగించి, రాబోయే ఎన్నికలలో క్రియాశీలకంగా పని చేయాలని కోరారు. ఇందుకోసం ఎన్నారై టిడిపి సభ్యులు ఎన్నికలకు ఒక నెలరోజుల ముంధు ఇండియా వచ్చి తమ తమ గ్రామాలను దత్తత తీసుకొని తెలుగుదేశంపార్టీ విజయానికి అంకితభావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. యుఎస్ఎ ఎన్ఆర్ఐ టిడిపి నాయకుడు రవి మందలపు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఆంధ్ర రాష్ట్రానికి నారా చంద్రబాబునాయుడు అవసరం ఎంతో ఉందన్నారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టగలిగే సత్తా ఒక చంద్రబాబుకు మాత్రమే ఉందని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. తెలుగుదేశం విజయం కోసం ఎన్నారై టిడిపి టీం చిత్తశుద్ధి, అంకితభావంతో పనిచేసి రాబోయే ఎన్నికలలో  పార్టీని గెలిపించుకుం టామని అన్నారు. రవి పొట్లూరి మాట్లాడుతూ తెలుగు ప్రజల సంక్షేమం కోసం, తెలుగునేల అభివృద్ధి కోసం చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసేంతవరకుఎన్నారై టిడిపి సభ్యులం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. అప్పసాని శ్రీధర్ మాట్లాడుతూ చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా చేయడం కోసం ఎన్నారై టిడిపి సభ్యులంతా ఎటువంటి త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ టిడిపి సభ్యులు సునీల్ కోగంటి, కిరణ్ కొత్తపల్లి, శ్రీనాథ్ రావుల, ప్రసాద్ క్రొత్తపల్లి, చలం పావులూరి, సంతోష్ రౌతు, విశ్వనాథ్ కోగంటి, అజిత్ పమిడిముక్కల, ఫణి పోలవరపు, అభిషేక్ కనగాల, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# రాబోయేది ఎపి భవిష్యత్తుతో ముడివడిన ఎన్నికలు



## బోస్టన్ మీట్ అండ్ గ్రీట్ లో ఆర్. శ్రీనివాసరెడ్డి

బోస్టన్(యుఎస్ఎ): రాబోయే ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును నిర్ణయిస్తాయని, ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని తెలుగుదేశం పార్టీ విజయం కోసం తమవంతు సహకారం అందించాలని టిడిపి కడప పార్లమెంటు అధ్యక్షుడు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి అన్నారు. బోస్టన్‌లో ఎన్ఆర్ఐ టిడిపి న్యూ ఇంగ్లండ్ విభాగం ఆధ్వర్యాన నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్‌లో టిడిపి అభిమానులు, సానుభూతిపరులతో ఆయన సమావేశమయ్యారు. తెలుగుప్రజల ప్రయోజనాలకోసం టిడిపి ఎలా పనిచేసింది, భావితరాల కోసం చంద్రబాబునాయుడు ఏం చేశారో శ్రీనివాసరెడ్డి వివరించారు. ఎన్నికలకు అతికొద్ది సమయం మాత్రమే ఉందని, ఎన్ఆర్ఐలు టిడిపితో పనిచేయడానికి కలసిరావాలని పిలుపునిచ్చారు.








## ప్రమాదకర స్థాయిలో వాణిజ్య లోటు

### ఎగుమతులు 17 శాతం పతనం

**న్యూఢిల్లీ,నవంబరు 15:** భారత వాణిజ్య లోటు భారీస్థాయిలో పెరుగుతోంది. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల ఎగుమతులు భారీగా పడిపోయాయి. దిగుమతులు తగ్గాయి. దాంతో లోటు బాగా పెరిగింది. అక్టోబరులో సరుకుల ఎగుమతులు 16.65 శాతం పతనమై 29.75బిలియన్ డాలర్లకు పరి మితమైనట్లు వాణిజ్య మంత్రిత్వశాఖ మంగళవారం తెలిపింది. గతేడాది ఇదే మాసంలో 35.7 బిలియన్ డాలర్ల ఎగుమతులుజరిగాయి. గడిచిన నెలలో దిగుమతులు 5.7 శాతం పెరిగి, వాణిజ్యం 56.69 బిలియన్ డాలర్లకు పెరిగింది.ఎగుమతులు తగ్గి, దిగుమతులు పెరగడంతో గడిచిన నెలలో భారత వాణిజ్య లోటు 26.91 బిలియన్ డాలర్లకు పెరిగింది. భారత కరెన్సీలో ఇది రూ.2.17 లక్షల కోట్లకు సమానం. కేంద్ర ప్రభుత్వం పక్షపాత పారిశ్రామిక విధానం ఎగుమతులను దెబ్బతీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి అక్టోబరు కాలంలో ఎగుమతులు 12.55శాతంపెరిగి, 263.35బిలియన్ డాలర్ల వాణిజ్యం జరిగింది. దిగుమతులు 33.12 శాతం పెరిగి, 436.81 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరిగింది. దీంతో, గడిచిన ఏడు నెలల్లో వాణిజ్య లోటు దాదాపు రెట్టింపై 173.46 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.14 లక్షల కోట్లు)కు చేరింది.

# నేడు తెరుచుకోనున్న శబరిమల ఆలయ తలుపులు

### ఈ సీజన్‌లో 40 లక్షల మంది యాత్రికులు వస్తారని అంచనా



**శబరిమల, నవంబరు 15:** కేరళలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయ్యప్ప స్వామి కొలువుతీరిన శబరిమల క్షేత్రంలోని ఆలయం తలుపులను బుధవారం తెరు స్తారు. వార్షిక మండలం-మకరవిళక్కు పుణ్యకాలంలో పూజల కోసం రెండు నెలలపాటు ఆలయాన్ని తెరచి ఉంచుతారు. ఈ సమయంలో భక్తులు స్వామిని దర్శించుకోనున్నారు. భక్తులకు స్వాగతం పలికేందుకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఈ సీజన్‌లో శబరిమలకు 40 లక్షల మంది యాత్రికులు వస్తారని కేరళ ప్రభుత్వం అంచనా వేస్తున్నట్లు దేవాదాయ శాఖ మంత్రి కె.రాజన్ చెప్పారు. ఈ ఏడాది భక్తుల తీర్థ యాత్ర సజావుగా సాగేందుకు రూ.30కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

ఈ ఏడాది కోవిడ్ ఆంక్షలు ఏమీ లేనందున యాత్రికుల రద్దీఎక్కువగా ఉంటుందని అంచనా. అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నారు. పంపా, నిలక్కల్,సన్నిధానంలో అత్యవసర ఆపరేషన్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు మంత్రి చెప్పారు. యాత్రికుల సంఖ్యను ప్రతి మూడు గంటలకు ఒకసారి జిల్లా కలెక్టర్ సమీక్షిస్తుంటారు. జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్) రెండు బృందాలు తీర్థయాత్ర సమయంలో శబరిమలలో సిద్ధంగా ఉంటాయి. జిల్లా కలెక్టర్‌కు ఎనిమిది మంది డిప్యూటీ కలెక్టర్లు, 13మంది తహశీల్దార్లు, 500మంది అధికారులు సహకరిస్తారు. డిస్ట్రిక్ట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (డీడీఎంఏ) భక్తుల రద్దీ, ప్రమాదాలకు గురయ్యే ప్రదేశాలను గుర్తించే మ్యాప్‌ను సిద్ధం చేసింది.

కాగా, జిల్లా కలెక్టర్ దివ్య ఎస్.అయ్యర్ మంగళవారం శబరిమల యాత్రికుల సర్క్యూట్‌లోని కీలక ప్రాంతాలను సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు. శబరిమల అడవుల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. భక్తులు వచ్చే మార్గంలో మౌలిక వసతుల సౌకర్యాల కల్పనకు ఆటకం ఏర్పడింది. పంపాలోని టాయిలెట్ కాంప్లెక్స్, దుకాణాల వేలం చివరి దశలో ఉందని ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు (టీడీబీ) అధికారి ఒకరు తెలిపారు. ఇప్పటికే పొరుగు రాష్ట్రాల నుండి భక్తులు ఎరుమేలి, చెంగన్నూర్‌లకు రావడం ప్రారంభించారు. ఆలయ తలుపులు తెరిచిన తర్వాత భక్తులకు అనుమతించిన మొదటి రోజున కనీసం 50వేల మంది భక్తులు కొండపైకి వెళ్తారని దేవస్థానం బోర్డు అంచనా వేస్తోంది.

## చెన్నై నుంచి శబరిమలకు ప్రత్యేక బస్సులు

చెన్నై: శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తుల కోసం ఈ నెల 17నుంచి ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు రవాణా సంస్థ అధికారులు తెలిపారు. ప్రతిరోజూ మధ్యాహ్నం 3.30, సాయంత్రం నాలుగు గంటలకు రెండు ఎక్స్‌ప్రెస్ బస్సులు పంబకు వెళ్తాయన్నారు. ఈ బస్సుల్లో పెద్దలకు రూ.1,090లు, పిల్లలకు రూ.540లు చొప్పున ఛార్జీలుగా వసూలు చేస్తారు. జనవరి 18 వరకు ఈ ఎక్స్ ప్రెస్ సర్వీసులు నడుపుతారు.

# ప్రజా ప్రతినిధులు నోరు అదుపులో పెట్టుకోవాలి

- దీనిని మన రాజకీయ, పౌరసమాజానికి నేర్పించాలి
- రాజ్యాంగంలో అంతర్లీనంగా ఉన్న కట్టుబాటు: సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ, నవంబరు 15: ప్రజా ప్రతి నిధులు, మంత్రులు నోరు అదుపులో పెట్టుకోవాలని సుప్రీం కోర్టు హెచ్చరించింది. దేశ ప్రజలను కించపరిచే విధంగా మాట్లాడ కూడదని తెలిపింది. ఇది రాత రూపంలోలేని ఓ నిబంధనగా పేర్కొంది. ఇది రాజ్యాంగంలో అంతర్లీలంగా ఉన్న కట్టుబాటు అని సుప్రీం కోర్టు న్యాయమూర్తి ఎస్ఏ నజీర్ నేతృత్వంలోని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఏఎస్ బోపన్న, జస్టిస్ వి. రామసుబ్రహ్మణ్యం, జస్టిస్ బీవీ నాగరత్నలతో కూడిన ధర్మాసనం మంగళవారం స్పష్టం చేసింది.

మంత్రులు, ప్రజా ప్రతినిధుల వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటన స్వేచ్ఛలపై ఆంక్షలు విధించగలమా? అనే ప్రశ్నతో దాఖలైన పిటిషన్లపై ఈ ధర్మాసనం విచారించింది. మంత్రులు, ప్రజాప్రతినిధులు వివాదాస్పద, కించపరిచే వ్యాఖ్యలు చేసినపుడు,వారిపై ఆంక్షలు విధించడానికి తగిన అదనపు మార్గదర్శకాలను సుప్రీంకోర్టు జారీ చేయవచ్చునా? అనే అంశంపై తీర్పును రిజర్వు చేసింది.

కించపరిచే వ్యాఖ్యలుచేయడం మానుకోవాలని మన రాజకీయ,పౌర సమాజానికి నేర్పించాలని పేర్కొంది. ప్రజా ప్రతినిధుల విషయంలో, మన రాజ్యాంగంలోని అధికరణ 19(2) ఏంచెప్తున్నప్పటికీ, బాధ్యతాయుతమైన పదవులను నిర్వహించేవారు స్వీయ నియంత్రణ లేదా పరిమితులతో కూడిన రాజ్యాంగపరమైన సంస్కృతి మన దేశంలో లేదా? అని ప్రశ్నించింది. అది అంతర్లీనంగా ఉందని తెలిపింది. కోర్టు ఈ విషయంలో ప్రవర్తన నియమావళిని జారీచేయవలసిన అవసరం లేదని తెలిపింది. ప్రభుత్వ పదవిలో ఉన్న వ్యక్తికి లేదా పబ్లిక్ సర్వెంట్‌కు వర్తించే రాతరూపంలో లేనటువంటి నిబంధన ఉందని స్పష్టం చేసింది. అది రాజ్యాంగ సంస్కృతిలో ఒకభాగమని తెలిపింది. బాధ్యతాయుతమైన పదవులను నిర్వహించేవారు విధించుకునే స్వీయ నియంత్రణ ఇదని పేర్కొంది. దేశంలోని ఇతరులను చులకనచేసే, కించపరిచే వ్యాఖ్యలు చేయకుండా తనపై తాను విధించుకునే స్వీయ నియంత్రణ ఇది అని తెలిపింది.

ఉత్తర ప్రదేశ్‌లోని బులంద్‌షహర్‌లో 2016 జూలైలో జరిగిన సామూహిక అత్యాచారం కేసు బాధితులపై అప్పటి రాష్ట్ర మంత్రి అజం ఖాన్ చేసిన వ్యాఖ్యలపై ఈ పిటిషన్ దాఖలైంది. ఈ కేసులో పిటిషనర్ భార్య, కుమార్తె అత్యాచారానికి గురయ్యారు. ఈ కేసు విచారణను ఢిల్లీకి బదిలీ చేయాలని, సామూహిక అత్యాచారం జరిగినట్లు వచ్చిన ఆరోపణలు రాజకీయ కుట్ర అని అజం ఖాన్ వ్యాఖ్యానించారని, ఆయనపై కేసు నమోదు చేయాలని పిటిషనర్ కోరారు.




## ఆ మేధావుల సేవలు మరోచోట ఉపయోగించవచ్చు

### మాజీ ఉద్యోగులపై మస్క్ వ్యంగ్యాస్త్రాలు

న్యూయార్క్: ఎలోన్ మస్క్ తనను ఆన్‌లైన్‌లో ప్రశ్నించిన ంట్విట్టర్ ఇంజనీర్‌లను బహిరంగంగా శిక్షించిన ఒక రోజు తర్వాత కొంతమంది తొలగింపు ఉద్యోగులపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఆ మేధావులను తొలగించినందుకు నేను క్షమాపణలు చెప్పాలనుకుంటున్నాను.వారి అపారమైన ప్రతిభ మరెక్కడైనా ఉపయోగపడుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు అంటూ చురకలు వేశారు. ప్రోటోకాల్ ప్రకారం ట్విట్టర్ కంపెనీ స్లాక్‌లో తనను విమర్శించిన అనేక మంది ఉద్యోగులను ఎలోన్ తొలగించారు. మస్క్ నిర్ణయంపై ఒక మాజీ ఉద్యోగి స్పందిస్తూ బాస్‌ను బహిరంగంగా విమర్శించినందుకు తనను తొలగించారని చెప్పారు. గత నెలలో మస్క్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ట్విట్టర్ గందరగోళంగా తయారైంది. అక్టోబరు 27న కంపెనీని కొనుగోలు చేసిన తర్వాత అతను నిర్దాక్షిణ్యంగా క్లీన్ హౌస్‌కి మారడంతో కంపెనీ రోజుకు $ 4 మిలియన్లకు పైగా నష్టపోతోంది. ఆయన బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రకటనలు భారీగా తగ్గిపోయాయి.

# శాంతి, సామరస్య సాధనకు ఉమ్మడి ఎజెండా అవసరం

### జి-20 దేశాల సదస్సులో భారత ప్రధాని మోడీ ◆ తొలిసారిగా రిషి సునాక్‌ను కలిసిన మోడీ



బాలి: జి-20 సదస్సులో పాల్గొనేందుకు బాలి చేరుకున్న భారత ప్రధాని మోడీ సోమవారం యుకె ప్రధానిగా ఇటీవల నూతనంగా ఎన్నికైన రిషి సునాక్‌ను కలుసుకున్నారు. ఆయనతోపాటు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, రిపబ్లిక్ ఆఫ్ సెనెగల్ అధ్యక్షుడు మాకీ సాల్, నెదర్లాండ్ ప్రధాని మార్క్ రుట్టేలను మోడీ కలిశారు. ఆఫ్రికాలో ఒక ముఖ్యమైన అభివృద్ధి భాగస్వామితో సామరస్యపూర్వకం చర్చలు జరిగాయని సెనెగల్ అధ్యక్షుడు, ఆఫ్రికన్ యూనియన్ ఛైర్మన్ మాకీ సాల్‌తో సంభాషణపై పిఎంఓ ట్వీట్ చేసింది.

బహుపాక్షిక శిఖరాగ్ర సమావేశాలు నాయకులు విభిన్న అంశాలపై అభిప్రాయాలను ఇచ్చిపుచ్చుకోవడానికి అద్భుతమైన అవకాశాలను అందిస్తాయని పేర్కొంది. జి-20 దేశాల సదస్సులో ప్రధాని మోడీ ఆహారం, ఇంధన భద్రత అంశంపై మాట్లాడారు. ఉక్రెయిన్ విషయంలో దౌత్యానికి అనుకూలంగా భారత దేశం యొక్క దీర్ఘకాల వైఖరిని పునరుద్ఘాటించారు. ఉక్రెయిన్‌లో కాల్పుల విరమణ, దౌత్యమార్గానికి రావడానికి మనం ఒక మార్గాన్ని కనుగొనవలసి ఉందని నేను పదేపదే చెబుతున్నానని అన్నారు. గత శతాబ్దంలో రెండవ ప్రపంచ యుద్ధం ప్రపంచంలోని విధ్వంసం సృష్టించింది. ఆతర్వాత శాంతిమార్గం పట్టేందుకు నాటి నాయకులు తీవ్రంగా ప్రయత్నించారు. ఇప్పుడు మన వంతు వచ్చింది. కొత్త ప్రపంచ వ్యవస్థను సృష్టించే బాధ్యత కోవిడ్ అనంతర కాలం మన భుజాలపై ఉంది. ప్రపంచంలో శాంతి, సామరస్యం, భద్రతను పెంపొందించడానికి ఉమ్మడి సంకల్పాన్ని ప్రదర్శించడం ఈ సమయంలో అవసరమని మోడీ పేర్కొన్నారు.

# యుకె ప్రతిష్ట దెబ్బతిన్న మాట వాస్తవమే!

### ◆ గాడిలో పెట్టడానికి కఠిన నిర్ణయాలు తప్పవు
### ◆ బ్రిటన్ ప్రధాని రిషి సునాక్

బాలి/లండన్:ఇటీవల బ్రిటన్ లో నెలకొన్న ఆర్థిక అస్థవ్యస్థ పరిణామాల నేపథ్యంలో యుకె యొక్క ప్రతిష్ట దెబ్బతిన్న మాట వాస్తవమేనని బ్రిటన్ ప్రధానమంత్రి రిషి సునాక్ అంగీకరించారు. ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టేందుకు కఠిన నిర్ణయాలు తీసుకోవలసి ఉందని, అందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. కష్టతరమైనప్పటికీ ఆర్థిక స్థిరత్వాన్ని పునరుద్ధరిస్తానని ఆయన పేర్కొన్నారు. జి-20 సమ్మిట్ కోసం బాలి వచ్చిన సునాక్ బిబిసికి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... పెరుగుతున్న ద్రవ్యోల్బణం, యుకె ప్రభుత్వ రుణాన్ని తగ్గించడానికి పన్ను పెరుగుదల, ఖర్చు తగ్గింపులు అవసరమని చెప్పారు. అయితే తాము తీసుకునే నిర్ణయాలు న్యాయమార్గంలో ఉంటాయని, రుణస్థాయిలు తగ్గాక ప్రతిఒక్కరూ ప్రయోజనం పొందుతారని ఆయన హామీ ఇచ్చారు. ఇటీవల జరిగిన కొన్ని పరిణామాల



వల్ల సహజంగానే మా అంతర్జాతీయ ఖ్యాతి కొంత మేర దెబ్బతిందని అన్నారు. పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ.. మేం చేయాల్సిన ప్రతిదాన్ని బ్యాలెన్స్ చేస్తూ నిర్ణయాలు తీసుకుంటాము. మేము తీసుకునే నిర్ణయాలు న్యాయమైనవి, మానవతా దృక్పథంతో కూడుకున్నవని ప్రజలు గుర్తిస్తారని తెలిపారు. మేం ఎదుర్కొనే ప్రథమ సవాలు ద్రవ్యోల్బణం. దానిపై పట్టు సాధించడం ముఖ్యం. ప్రజలు ఎదుర్కొంటున్న తనఖా రేట్ల పెరుగుదలను పరిమితం చేయడం కూడా ముఖ్యమేనని అన్నారు. మాజీ ప్రధాని లిజ్ ట్రస్ హయాంలో ఇటీవలి నెలల్లో కొన్ని తప్పులు జరిగాయని అంగీకరిస్తూ, కన్జర్వేటివ్ పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వం వల్ల ఏర్పడిన ఆర్థిక సంక్షోభానికి క్షమాపణ చెప్పడానికి మాత్రం ఆయన నిరాకరించాడు. ట్రూసోనోమిక్స్ అని పిలువబడే వినాశకరమైన మినీ-బడ్జెట్‌కు క్షమాపణలు చెబుతారా అని పదేపదే అడిగినప్పుడు నేను ఇప్పుడు మా ముందున్న సమస్యలను మాత్రమే పరిష్కరించాలనుకుంటున్నట్లు చెప్పారు. కాలక్రమేణా ప్రజలకు ఉద్యోగాల వృద్ధి, సంక్షేమం అందించగల పునాదిని నిర్మించడానికి కొన్ని సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందని తాను భావిస్తున్నట్లు చెప్పారు. ఇదిలావుండగా జి-20 సదస్సులో సునాక్ ఉక్రెయిన్ వివాదంతో ప్రపంచ ఆర్థిక సంక్షోభానికి కారణమైన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై దాడి చేయడంపై తన ప్రసంగాన్ని కేంద్రీకరిం

# ఇళ్లస్థలాల పేరుతో వైసీపీ నేతల దోపిడీ

● మూడున్నరేళ్లలో ఒక్క ఇంటినైనా లబ్ధిదారులకు అందించారా?

● మన్నవ మోహన్ కృష్ణ



గుంటూరు (చైతన్యరథం) నవంబరు 15: పేదలందరికి ఇళ్ళు ఇస్తామని గొప్పలు చెప్పిన జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఒక్కటంటే ఒక్క ఇంటిని కూడా సక్రమంగా నిర్మించలేదని, టీడీపీ హయాంలో నిర్మించిన చంద్రన్న టిడ్కో ఇళ్లను సైతం మంజూరు చేయకుండా లబ్ధిదారుల ఉసురు మూట కట్టుకుంటున్నారని తెలుగుదేశంపార్టీ రాష్ట్రకార్య నిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకులు మన్నవ మోహనకృష్ణ మండిపడ్డారు. సొంత ఇల్లు కట్టుకోలేని నిరుపేదల కళ్ళలో ఆనందం చూడాలన్న సంకల్పంతో టిడ్కో గృహనిర్మాణ కార్యక్రమాన్ని టీడీపీ హయాంలో చేపట్టడం జరిగిందని, రాష్ట్రంలో పేదవాడి పక్క ఇళ్ల నిర్మాణం పూర్తిగా పడకేసిందంటూ ఎన్నికల ముందు వైసీపీ నేతలు ఇంటింటికి తిరిగి ఇల్లు లేని ప్రతి పేదవాడికి నవరత్నాల పథకం కింద 5 సంవత్సరాలలో పాతిక లక్షల ఇల్లు నిర్మిస్తామని కబుర్లు చెప్పారు. ఈ మూడున్నర ఏళ్లలో ప్రభుత్వం పూర్తిచేసిన ఇల్లు 50 కూడా లేవు. ప్రభుత్వం వచ్చినప్పటి నుండి కాకమ్మ కబుర్లు చెప్తూ, మోసం చేస్తూ పబ్బం గడుపుకున్నారు. టీడీపీ హయాంలో అద్భుతంగా నిర్మించిన గృహాలను జగన్‌రెడ్డి లబ్ధిదారులకు కేటాయించకుండా పాడుపెట్టారని అన్నారు. ఇళ్ల స్థలాల పంపిణీ పేరుతో వేల కోట్ల భూములు స్వాహా చేయటమే కాకుండా 3 నుండి 6లక్షలు పలికే భూములను 20 నుండి 60 లక్షల ధరకు వేల ఎకరాల ప్రైవేట్ భూములను వైసీపి నాయకులు సేకరించి స్వాహా చేశారు. జగన్ ఇచ్చిన శెంటు భూమిలో ఇళ్లు ఏవిధంగా నిర్మిస్తారా చెప్పాలన్నారు. జగన్‌రెడ్డి నిర్వాహకం కారణంగా పేదవారి ఇంటి కలగానే మిగిలిపోతుందన్నారు. పేదలకు పక్కా ఇళ్లు అందించే సత్తా ఒక్క టీడీపీకే సాధ్యమన్న ఆయన వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలన్నారు.

# జగన్‌రెడ్డి పాలనలో సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ ప్రశ్నార్థకం: గౌరు చరితారెడ్డి



పాణ్యం (చైతన్యరథం) నవంబరు 15: జగన్‌రెడ్డి పాలనలో సాగునీటి ప్రాజెక్టులు నిర్వహణ ప్రశ్నార్థకంగా మారిందని, దోచుకోవడం దాచుకోవడంలో ఉన్న శ్రద్ధ పేదలపై లేదని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆలగనూరు రిజర్వాయర్ కట్ట కుంగిన ప్రాంతాన్ని ఆమె సందర్శించారు. చరితరెడ్డి మాట్లాడుతూ... పాణ్యం నియోజకవర్గం నంద్యాల జిల్లా అలగనూరు ప్రాజెక్టు మరమ్మత్తులు చేపట్టాలన్నారు. తాగునీటి సాగునీటి ప్రాజెక్టులపై వైసీపీ ప్రభుత్వం కపట ప్రేమ చూపిస్తోందని, వైసిపి ప్రభుత్వం వచ్చాక అలగనూరు ప్రాజెక్టు కట్ట కుంగిన ప్రాంతంలో మూడు సంవత్సరాలైనా ఎటువంటి మరమ్మత్తు పనులు చేపట్టే లేదని రైతు ప్రభుత్వం అంటూ రైతులకు జగన్మోహన్ రెడ్డి మోసం చేస్తున్నారని ఆక్షేపించారు. జీవో ఇచ్చి నిధులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆయకట్టుకు వేసవిలో కడపకు తాగునీరు అందించే ఈ ప్రాజెక్టు వైసిపి పాలకుల నిర్లక్ష్యంతో అటకెక్కిందని ఆరోపించారు. నాలుగు గ్రామాలకు అలగనూరు వాటర్ స్కీమ్ అంటూ కొర్రపోలురు వద్ద రెండు కోట్ల ఖర్చుతో నిర్మించిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ మాసిరకం పైపులు వాడకంతో గ్రామాలకు పూర్తిగా నీరు అందకుండా పోయిందని తాగు సాగు నీటి ప్రాజెక్టులను నిధులు లేవంటూ పథకాలను అటకెక్కించారని మండిపడ్డారు. కార్యక్రమంలో పాణ్యం నియోజకవర్గ గడివేముల మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు నందికొట్కూరు నియోజకవర్గ ముఖ్యమైన నాయకులు అలగనురు రిజర్వాయర్ ను సందర్శించారు.




# నూజివీడులో ఇంటింటికి ముద్దరబోయిన ప్రచారం



నూజివీడు (చైతన్యరథం) నవంబరు 15: మన–ఇంటికి మన–ముద్దరబోయిన కార్యక్రమంలో భాగంగా మంగళవారం నూజివీడు పట్టణం 3వ వార్డులో నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు పర్యటించారు. ఈ మేరకు ప్రభుత్వ అరాచకాలను తెలిపే విధంగా రూపొందించిన కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ మేరకు ప్రజావ్యతిరేక పరిపాలనను ప్రజలకు తెలియజేసి వారిని చైతన్య పరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూజివీడు పట్టణ టీడీపీ అధ్యక్షులు మలిశెట్టి జగదీష్, పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు, పట్టణ కార్యనిర్వణ కార్యదర్శి పటాన్ వజీర్, సయ్యద్ షబ్బీర్, వార్డు ప్రెసిడెంట్ జహంగీర్, సెక్రెటరీ భాషా, శమీహుల్ల, కరిముల్లా, బాబు, అలీమ, నాగు, హర్షద్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ కార్యనిర్వణ కార్యదర్శి సయ్యద్ ఇబ్రహీం, ఏలూరు పార్లమెంట్ తెలుగు మహిళ కమిటీ సభ్యురాలు గొల్లు దుర్గ దేవి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తలపంటి రాజశేఖర్, పట్టణ క్లస్టర్ ఇన్‌చార్జ్ మండ శ్రీనివాసరావు, మాజీ టౌన్ పార్టీ అధ్యక్షులు గోపిశెట్టి చంద్రశేఖర్ వీరకుమార్, కౌన్సిలర్ దాసరి స్వామి, యార్లగడ్డ ప్రసాద్, మాజి కౌన్సిలర్ కందుపల్లి చెన్నారావు, వేమూరి కృష్ణ, రాయి రంగారావు, వేమారెడ్డి రామరాజు, చీపు రాంప్రసాద్, గోళ్ళ చింతలు, కండోజి, కాటూరి దుర్గాప్రసాద్, షేక్ మునాఫ్, సి.రెడ్డి సత్యనారాయణ, షేక్ జిలానీ, తురకా మాణిక్యాలరావు, తుమ్మలపల్లి అశోక్, నల్లిబోయిన కోటేశ్వరరావు, కొణతం మారయ్య బాబు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : బికె పార్ధసారథి



పెనుకొండ (చైతన్యరథం) నవంబరు 15: పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండల గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలతో జిల్లా టీడీపీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బికె. పార్ధసారధి సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, టీడీపీ అన్ని స్థానాల్లో విజయం సాధించేలా ప్రతి గ్రామంలోని నేతలు, కార్యకర్తలు పనిచేయాలన్నారు. గ్రామాల్లో అందరిని కలుపుకొని, ఎప్పటికప్పుడు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రభుత్వానికి చరమగీతం పాడాలన్నారు. చంద్రబాబును రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేయడమే మన లక్ష్యమని, రాష్ట్రాన్ని కాపాడుకోనే భాద్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు, నియోజకవర్గం కమిటీ అధ్యక్షులు చిన్నప్పయ్య, మండల కన్వీనర్ నరహరి, ప్రధాన కార్యదర్శి మురళి మండలంలోని అన్ని గ్రామలపార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లను మంజూరు చేయాలి



అనంతపురం (చైతన్యరథం) నవంబరు 15: తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిరుపేదల టిడ్కో ఇల్లు మంజూరు చేయాలని అనంతపురం కలెక్టరేట్ ముట్టడికి యత్నించిన వారిని పోలీసులు అడ్డుకున్నారు. ముట్టడిని భగ్నం చేసిన పోలీసులు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడిపూటి నారాయణస్వామిని తెలుగుయువత అధ్యక్షులు బొమ్మినేని శివనీ, జెట్టి భరత్ తదితరులను అక్రమ అరెస్టు చేసి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ తరలించారు. టీడీపీ నేతలను అరెస్టు చేయడాన్ని ఖండింస్తూ తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కే.గౌస్ పీరా, తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ సెల్ నగర అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, టీడీపీ జిల్లా నాయకులు షౌకత్ ఖాన్, తెలుగుదేశం పార్టీ నగర ఉపాధ్యక్షులు రఫిక్ అహ్మద్ తదితరులు స్టేషన్‌కు వెళ్లి పరామర్శించారు. వైయస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి టీడీపీ కార్యకర్తలు, నాయకులే లక్ష్యంగా పరిపాలన సాగిస్తుందని మండిపడ్డారు. మూడున్నర సంవత్సరాల పాలనలో ఇప్పటి వరకు లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు కేటాయించకపోవడం దుర్మార్గమన్నారు. టీడీపీ హయాంలో నిర్మించిన ఇళ్లను సైతం లబ్ధిదారులకు అందించడంలో జగన్‌రెడ్డి విఫలమైయారని అన్నారు. లబ్ధిదారులకు అండగా నిలిచేందుకు అధికారులకు వినతిపత్రం అందజేసేందుకు టీడీపీ నేతలు వెళ్తుంటే వారిని పోలీసులు అడ్డుకోవడం దారుణమని, రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తోందని, పోలీసులను అడ్డుపెట్టుకుని రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులను అక్రమ అరెస్ట్ చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని ముస్లిం మైనార్టీ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధ్వాన్నంగా ఉన్న రోడ్లను బాగుచేయండి : ఖాదర్ బాషా



కమలాపురం (చైతన్యరథం) నవంబరు 16: అధ్వానంగా ఉన్న రోడ్లకు ప్రభుత్వం వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని, కమలాపురం పట్టణంలోని రైల్వే గేటు దగ్గర నుండి కమలాపురం రైల్వే స్టేషన్‌కు వెళ్ళు దారిలో నడవాలంటే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాషా డిమాండ్ చేశారు. స్టేషన్‌కు వెళ్లే దారి అపరిశుభ్రంగా ఉండటంతో ఆ దారిలో ప్రయాణం నరకప్రాయంగా మారిందన్నారు. ముఖ్యమంగా రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు, దారి పడునా గుంతలు బురద ఉ ండడంతో తెల్లవారుజామున రైలు దిగి నడిచేటువంటి ప్రయాణికులు ఇబ్బందులకు గురౌతున్నారని అన్నారు. తక్షణమే కమలాపురం రైల్వే స్టేషన్‌లోని అధికారులు, మున్సిపల్ అధికారులు స్పందించి కంప చెట్లను తొలగించి రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. ప్రజా సమస్యను తక్షణమే పరిష్కరించాలని తద్వారా ప్రయాణికులకు సౌకర్యార్థంగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ తరఫున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ యాదవ్, కమలాపురం మండల రైతు అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి పాలనలో దుర్భరంగా పేదల బతుకులు



మార్కాపురం (చైతన్యరథం) నవంబరు 15: జగన్‌రెడ్డి పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా పేదల బతుకులు దుర్భరంగా మారాయని నియోజకవర్గ టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం మార్కాపురం పట్టణంలో నమస్తే మార్కాపురం కార్యక్రమం చేపట్టిన ఆయన స్థానిక 17వ వార్డులో పర్యటించారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, రాష్ట్ర టీఎన్‌టీయూసీ తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహ కార్యదర్శి దూదేకుల మస్తానయ్య,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ కార్యదర్శి పటాన్ ఇబ్రహీం,పట్టణ ఉపాధ్యక్షులు ఆలంపల్లి శ్రీనివాసులు,మాజీ కౌన్సిలర్స్ సయ్యద్ గఫార్,షేక్ షేక్షవలి,చిలకపాటి చెన్నయ్య, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు బూదాల జాన్ దేవిడ్, నియోజకవర్గ సెల్ అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా, మైనారిటీ నాయకులు ఖాన్ భాయ్, తెలుగుదేశం నాయకులు చక్కిలం నారాయణరావు, మున్నంగి రాజు, బొంతల హరి,షేక్ మెహమ్మద్, మొగల్ షాకీర్, సయ్యద్ వలి అంజన్ సింగ్, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజన్ డ్రగ్స్ కర్మాగార ప్రమాదం విచారకం

● పరిశీలించిన మద్దిపాటి వెంకటరాజు



గోపాలపురం (చైతన్యరథం) **నవంబరు 15:** పశ్చిమగోదావరి జిల్లా, గౌరీపట్నంలోని విజన్ డ్రగ్స్ కర్మాగారంలో చోటుచేసుకున్న ప్రమాదంలో ముగ్గురు కార్మికులు మృత్యువాత పడటంపై గోపాలపురం టీడీపీ ఇన్‌ఛార్జ్ మద్దిపాటి వెంకటరాజు విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో చనిపోయిన వారిపట్ల విచారం వ్యక్తం చేశారు. కార్మికుల మృతికి గల కారణాలను అక్కడి వాసులను అడిగి తెలుసుకుని బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కెమికల్ ఫ్యాక్టరీలలో కార్మికుల ప్రాణాల పట్ల యాజమాన్యాలు నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు. ప్రభుత్వం కూడా తరచూ తనిఖీలు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. ఫ్యాక్టరీలు భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నాయా? లేదా? అనే అంశంపై నిత్యం సమీక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. ఒక్కో బాధిత కుటుంబానికి రూ.50లక్షలు తక్షణ సాయంగా అందించాలని డిమాండ్ చేశారు. మరోమారు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

# దోమల ఉత్పత్తి కేంద్రాలుగా బెజవాడ డ్రైయిన్లు

● గద్దె రామమోహన్ మండిపాటు



విజయవాడ తూర్పు (చైతన్యరథం) **నవంబరు 15:** వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విజయవాడ నగరంలో డ్రైనేజీలు, సైడ్‌డ్రెన్స్ ఎప్పటికప్పుడు శుభ్రపరచడంలేదని, డ్రైనేజీలలో కనీసం దోమల మందు కూడా పిచికారి చేయడం లేదని, జగన్ పాలనలో డ్రైనేజీలు దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారాయని గద్దె రామమోహన్ విమర్శించారు. మంగళవారం ఉదయం 15వ డివిజన్ రామలింగేశ్వరనగర్ పడవల రేవు ఏరియాలో శాసనసభ్యులు గద్దె రామమోహన్ బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించి స్థానికుల నుంచి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం స్వయం ఉపాధి చేసుకునేందుకు సైకం పెరుమాళ్ళు, గుండుబోయిన జగ్గయ్య, జక్క విజయలకు గద్దె రామమోహన్ సొంత నిధులతో కొనుగోలు చేసిన రూ.45 వేలు విలువ చేసే 3 తోప్పుడు బళ్ళను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా గద్దె రామమోహన్ మాట్లాడుతూ విజయవాడ నగరంలో డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఎం.పి కేశినేని నాని కేంద్రప్రభుత్వం నుంచి స్ట్రామ్ వాటర్ స్కీమ్ కింద రూ.450 కోట్లు నిధులు తెచ్చి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు మొదలు పెట్టడం జరిగిందన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చెన్నైకు చెందిన ఎల్ అండ్ టి వారు చేపట్టి రూ.230 కోట్లతో సగం పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. తదుపరి 2019 ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జగన్ ప్రభుత్వం డ్రైనేజీ పనులను ఆపివేసి, సదరు కాంట్రాక్ట్ సంస్థను వెళ్ళగొట్టిందన్నారు. చంద్రబాబు తెచ్చిన కాంట్రాక్ట్ సంస్థ కాబట్టి వారికి నచ్చకపోతే మార్చుకోవడంలో తప్పులేదని, కాంట్రాక్ట్ సంస్థ మార్పు పేరుతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులనే శాశ్వతం నిలిపివేశారన్నారు. కేంద్రం రూ.450 కోట్లు ఇస్తే అందులో తెదేపా ప్రభుత్వంలో 230 కోట్లు పనులు జరిగాయని, మిగిలిన రూ.220 కోట్ల పనులను వైకాపా ప్రభుత్వం నిలిపివేసిందని, ఆ డబ్బులు ఎటు మరల్చారో, ఏమైపోయాయో ఎవరికీ తెలియదన్నారు.

### "కృష్ణ" మృతికి సంతాపం

సినీహీరో కృష్ణ మృతిపట్ల శాసనసభ్యులు గద్దె రామమోహన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రామలింగేశ్వరనగర్ కృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు చిప్పాడ నాగేశ్వరరావు, చెన్నుపాటి గాంధీ, చిన్నం ఈశ్వరరావు, నందమూరి పూర్ణచంద్రరావు, చెరుకూరి మురళీ, శింగంశెట్టి రమేష్, పువ్వాడ శ్రీనివాస్, గణపనేని కోటేశ్వరరావు, గద్దె రమేష్, బండి బాలయోగి, నిమ్మల హేమ తదితరులు ఉన్నారు.

# పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఏలూరులో తాండవిస్తున్న సమస్యలు

● కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన బడేటి చంటి



ఏలూరు (చైతన్యరథం) **నవంబరు 15:** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ బడేటి చంటి స్పష్టం చేశారు. పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఏలూరు నగరంలో తాండవిస్తున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామని సానుకూలంగా స్పందించిన ఆయన పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని చెప్పారు. ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో సీనియర్ వైద్యులు లేకపోవడం వల్ల ఎదురవుతున్న సమస్యలు, నగరంలోని కొన్ని ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల కారణంగా అక్కడి ప్రజలు ఎదురుకుంటున్న ఇబ్బందులను వివరిస్తూ మంగళవారం బడేటి చంటి టీడీపీ నాయకులతో కలసి జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌కు వినతిపత్రం సమర్పించారు. ఆయనకు పూర్తి వివరాలు తెలిపి దానికి సంబంధించి ఫొటోలు అందజేశారు. అనంతరం టీడీపీ ఇన్‌ఛార్జ్ బడేటి చంటి మీడియాతో మాట్లాడుతూ ఎంతో చరిత్ర ఉన్న ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో ప్రస్తుత పరిస్థితులు చూస్తే ఆవేదన కలగడంతో పాటు మనుగడకే ప్రమాదం వస్తుందా అన్న ఆందోళన కలగక మానదని పేర్కొన్నారు. ఇప్పటివరకు ప్రధాన విభాగాలకు ఉన్న సీనియర్ వైద్యులను అందర్నీ ఒకేసారి బదిలీ చేసి జూనియర్స్‌తో సేవలు అందిస్తున్నారని దీనివల్ల అత్యవసర కేసుల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. విజయవాడ, గుంటూరు వంటి ప్రాంతాలకు రోగులను తరలించే సమయంలో అనుకోని సంఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే సీనియర్ వైద్యులను నియమించాలని కలెక్టర్‌ను కోరినట్లు చేప్పారు. ఇక ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు టీడీపీ చేపట్టిన ప్రజాచైతన్య యాత్రలో అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని బడేటి చంటి తెలిపారు. కొత్తూరు ఇందిరమ్మ కాలనీలో కనీస సౌకర్యాలు లేకపోవడం వల్ల ప్రజలు నానా కష్టాలు పడుతున్నారని చెప్పారు. అలాగే మరడాని రంగారావు కాలనీలో కల్వర్ట నిర్మాణం చేయకపోవడం వల్ల స్థానికులు నరకం చూస్తున్నారని అన్నారు. శనివారపుపేట ఇందిరా కాలనీలో రోడ్డు సగం వేసి ఆపివేశారని దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇక సాధికారత సర్వే నిలిపివేయటం వల్ల ఎంతోమంది అర్హులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందక నష్టపోతున్నారని బడేటి చంటి పేర్కొన్నారు. ఈ సమస్యలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, తప్పకుండా పరిష్కారిస్తారని భావిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాలి ప్రసాద్, చోడే వెంకటరత్నం, నెరుసు గంగరాజు, గూడవల్లి వాసు, మాగంటి ప్రభాకర్, మాకాల రమేష్, వీరంకి త్రినాథ్, కిలారపు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# నిడదవోలులో టీడీపీ నేతల బాదుడే బాదుడు



నిడదవోలు (చైతన్యరథం) **నవంబరు 15:** మంగళవారం మధ్యాహ్నం నిడదవోలు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు ఆద్వర్యంలో నిడదవోలు పట్టణంలో 25వ వార్డ్‌లో చేపట్టిన బాదుడే బాదుడు కార్యక్రమంలో నిడదవోలు టీడీపీ ఇన్‌ఛార్జ్ బూరుగుపల్లి శేషారావు పాల్గొన్నారు. నిడదవోలు మండల టీడీపీ అధ్యక్షులు వెలగన సూర్యారావు, ఉండ్రాజవరం మండల టీడీపీ అధ్యక్షులు సింహాద్రి రామకృష్ణ, పెరవలి మండల టీడీపీ అధ్యక్షులు అతికాల రామకృష్ణమ్మ (శ్రీను), నిడదవోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వైసీపీ నేతల అక్రమ నిర్మాణాలు గుర్తుకు రాలేదా బుగ్గన?

● ధర్మవరం సుబ్బారెడ్డి మండిపాటు





డోన్ (చైతన్యరథం) నవంబరు 15: వైసీపీ నేతలు నిర్మించిన అక్రమ నిర్మాణాలు ఆర్థిక మంత్రి బుగ్గనకు కన్పించడం లేదా? అని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి మండిపడ్డారు. తెలుగుదేశంపార్టీ నాయకులపై కక్ష్య సాధింపు చర్యలో భాగంగా ఆర్థికశాఖ మంత్రి బుగ్గన ఇతర పార్టీ నేతల ఆస్తులను కూలగొట్టిస్తూ పైసాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు. టీడీపీని వీడి వైసీపీలో చేరలేదనే అక్కసుతోనే మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్‌కు చెందిన ఇంటి గోడను అక్రమ నిర్మాణం పేరుతో కూల్చడం దారుణమన్నారు. ఈ కూల్చివేతలకు పోలీసులు, అధికారులు సైతం వత్తాసు పలకడం దారుణమన్నారు. ధన, ప్రాణ రక్షణ కొరకు నిర్మించికున్న కాంపౌండ్ వాల్‌కు అన్ని అనుమతులు ఉన్నప్పటికి కూల్చడం ఎంత వరకు సమంజమన్నారు. బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఓటమి భయంతోనే దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ధర్మవరం సుబ్బారెడ్డి వ్యాఖ్యానించారు. వైసీపీ నేతల తీరును నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. అనంతరం అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ, రాష్ట్ర లీగల్ కమిటీ సభ్యులు మధుసూదన్ గౌడ్, నంద్యాల జిల్లా టిడిపి అధికార ప్రతినిధి విజయ్ భట్, సీనియర్ టిడిపి నాయకులు చంద్రపల్లె లక్ష్మీనారాయణ, డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, నంద్యాల జిల్లా టిడిపి బిసి సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల మల్లిఖార్జున, నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, డోన్ మండలం టిడిపి ఉపాధ్యక్షులు మిద్దపల్లె గోవిందు, డోన్ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు చక్రపాణి గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, డోన్ మండలం టిడిపి బిసి సెల్ అధ్యక్షులు రామాంజనేయులు, రాష్ట్ర, మండల, కమిటీ సభ్యులు, అనుబంధ కమిటీ సభ్యులు, ఐటిడిపి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# త్యాగానికి, దానానికి మారుపేరు రెడ్డప్ప గారి కుటుంబం

● అక్రమ కేసులు పెడితే చూస్తూ ఊరుకునేది లేదు



రాయచోటి (చైతన్యరథం) నవంబరు 15: పౌరుషనికి, త్యాగానికి,దానానికి మారుపేరు రెడ్డెప్ప గారి కుటుంబమని, విలువలతో కూడిన రాజకీయానికి నిదర్శనమైన రెడ్డప్పగారి కుటుంబమని మద్దిరెవుల నాగిరెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం కార్యకర్తలను భయబ్రాంతులను చేయడానికే రమేష్‌రెడ్డిపై అక్రమ కేసులు బాయించి ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. మీరెన్ని చేసిన రెడ్డెప్ప కుటుంబం, తెలుగుదేశం కార్యకర్తలు భయపడే ప్రసక్తే లేదు. ముస్లిం సోదరుల స్మశాన వాటిక, బాలికల వసతి గృహం, అంగన్వాడీ బడి కోసం మండల కేంద్రంలో కోట్లు విలువ చేసే సొంత భూమిని కేటాయించిన కుటుంబం రెడ్డెప్ప కుటుంబం... పేద హరిజనుల భూమిని లాకుంటాడా? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో ప్రశాంత వాతావరణంలో జీవించిన మండల ప్రజలు నేడు భయానక వాతావరణంలో బ్రతకాల్సిన పరిస్థితిని కల్పించారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుపై మాకు నమ్మకం ఉందని, తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేసిన వారికి కచ్చితంగా శిక్ష పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒక్కచాన్స్ అంటూ ప్రజల్ని నిలువునా ముంచిన జగన్‌రెడ్డి

● గన్ని వీరాంజనేయులు ఆధ్వర్యంలో బాదుడే బాదుడు




ఉంగుటూరు (చైతన్యరథం) నవంబరు 15: ఉంగుటూరు మండలం సీతారంపురం, రాచూరు గ్రామాలలో జరిగిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు పాల్గొన్నారు. సీతారామపురం మరియు రాచూరు గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ జగన్ చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను వివరించారు. ఒక్కచాన్స్ అని చెప్పి జగన్‌రెడ్డి ప్రజలను నిలువునా మోసం చేశాడని వ్యాఖ్యానించారు. గతంలో గ్రామంలో కోట్ల రూపాయలతో సిమెంట్ రోడ్లు మంజూరు చేయిస్తే వాటిని ఇంత వరకు పూర్తి చేయలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండటం బాధాకరమన్నారు. గతంలో చేపట్టిన పనులకు ఇప్పటి వరకు బిల్లులు ఇవ్వలేదన్నారు. పాత బకాయిలు ఇవ్వకుండా వరి రైతులను నట్టేట ముంచిన జగన్‌రెడ్డి, వండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయలేకపోతున్నా దద్దమ్మ జగన్‌రెడ్డి అంటూ విమర్శించారు. ఈ ప్రాంతాలలో ఆక్వారంగం ఎంతో అభివృద్ధి చెందింది. నేడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు ఆక్వారంగం విలవిల లాడుతుంది. ఒకవైపు పెరిగిన ఖర్చులు, అధిక కరెంటు బిల్లులు, అమ్ముదామంటే సరినా ధర లభించకపోవడంతో రైతులు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారు. నవరత్నాలు అందరికి ఇస్తా అని ఇపుడూ కొందరికే ఇస్తూ బటన్ నొక్కి అందరికి ఇస్తున్నా అని బిల్డప్ ఇస్తున్నా బిల్డప్ ముఖ్యమంత్రి అంటూ గన్ని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాతూరి విజయ్, నల్లా ఆనంద్, కడియాల రవిశంకర్,నప్పా వీరబాబు, మందలపు సత్యనారాయణ, నేకూరి ఆశీర్వదం, గంటా యువరాజ్, పాతూరి సత్యనారాయణ, యడ్ల ప్రసాద్, చదలవడ కాంతారావు, పల్లి దానయ్య, పాతూరి సత్యనారాయణ, మలకపల్లి రమణయ్య, సుధాకర్, యడ్ల మార్కండేయులు,, పూసులూరి ప్రకాష్, కుమార్, వంగపండు సత్యనారాయణ, నవీన్,రొంగల రామారావు, యండ్రపు సత్యనారాయణ, బళ్ళ సత్యనారాయణ, యండ్రపు శ్రీను, బళ్ళ సూర్యనారాయణ, కుమార్ డాక్టర్, బొబ్బిలి సత్యనారాయణ, రొక్కల వేంసిక్, మడక పెద్ద సత్యనారాయణ, నల్ల సంతోష్ రాజా, గేదల సత్యనారాయణ, అల్లు మోహనరా, జిత్తుక షేడ్రాక్, జిత్తుక సామెల్, నల్ల రాంబాబు, నల్ల శివ, శివప్రసాద్ యడ్ల, మరియు ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజల జీవితాలతో జగన్‌రెడ్డి చెలగాటం : జీవీ



వినుకొండ (చైతన్యరథం) నవంబరు 15: పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో మంగళవారం బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. వినుకొండ మండలం జాలలపాలెం గ్రామపంచాయతీలో ఇంటింటికి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జగన్ రెడ్డి ప్రభుత్వంలో నిత్యావసరాలు, గ్యాస్, పెట్రోల్-డీజిల్, కరెంట్, ఆర్టీసీ చార్జీలు పెంపును తగ్గించాలని డిమాండ్ చేశారు. జగన్‌రెడ్డి పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారంటూ ప్రభుత్వ అసమర్థ విధానాలను ఇంటింటికీ వెళ్లి వివరించారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చి చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుపడుతుందని జీవీ పేర్కొన్నారు. సీఎం జగన్ రాష్ట్రాన్ని అప్పులుపాలు చేసి తన జేబులు నింపుకుంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌రెడ్డికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు.

# టీడీపీ హయాంలోనే మైనార్టీల సంక్షేమం

● మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు



పిడుగురాళ్ల (చైతన్యరథం) నవంబరు 15: తెలుగుదేశంపార్టీ హయాంలో ముస్లిం మైనార్టీలకు ఒక సువర్ణ అధ్యాయం లాగా ఉండేదని, సంక్షేమ పరంగా ఏ వర్గానికి చేయనంత అభివృద్ధి ముస్లిం మైనార్టీ వర్గాలకు చేయడం జరిగిందని గురజాల నియోజకవర్గ టీడీపీ మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. పేదలు కూడా ఆనందంగా పండగ జరుపుకోవాలనే ఉద్దేశంతో టీడీపీ హయాంలో రంజాన్ తోఫా, పేద అమ్మాయిల వివాహ కోసం రూ.50,000/- ఆర్థిక సాయం, మసీదుల్లో నమాజులు చదివించే "ఇమామ్ మౌజను" లకు గౌరవ వేతనాలు, రంజాన్ నెలలో మసీదుల అలంకరణలకు నిధులు, ముళ్ళకంపలతో నిండిపోయిన ఖబర స్థాన్‌లు బాగు చేపించి ప్రహరీ గోడల నిర్మాణాలు, షాదిఖానా, మదరసా మసీదు నిర్మాణాలకు నిధులు, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రూ.లక్ష రూపాయలు సబ్సిడీతో రెండు లక్షల రూపాయల వరకు రుణాలు, మైనార్టీ మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రాలు పెట్టి ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ, విద్యార్థినీ విద్యార్థుల కోసం "మెట్రిక్ ఫ్రీ మెట్రిక్" స్కాలర్‌షిప్లతో పాటు విదేశీ విద్య క్రింద రూ.15 లక్షల రూపాయలు ఇచ్చి చదివించడం వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చంద్రబాబు గతంలో ఇచ్చారని తెలిపారు.

గురజాల నియోజకవర్గంలో అయితే పార్టీలు చూడకుండా ముస్లిం మైనార్టీలైన మిమ్మల్ని అందరిని నా అన్నదమ్ములుగా భావించి, మీ అభివృద్ధి కోసం పాటుపడ్డాను. పిడుగురాళ్లలో షాది ఖానా, మదరసా నిర్మాణాలు, మా హయాంలో "ఈద్గా" కోసం మూడు ఎకరాల స్థలం ఇచ్చి సొంత నిధులు రూ.60 లక్షల రూపాయలతో పూర్తి చేపించాము. గురజాల టౌన్, మాచవరం, పిన్నెల్లి గ్రామల్లో షాది ఖానాలకు నిధులు ఇచ్చి 80% పూర్తి చేయించడం జరిగింది. దాచేపల్లి, పెదగార్లపాడు, నారాయణపురం, కరాలపాడు, గుత్తికొండలలో షాది ఖానాలు మంజూరు చేయించామన్నారు. తురకపాలెం మదరసాకు రూ.10 లక్షలు, దేశ చరిత్రలో ఏ ఎమ్మెల్యే చెయ్యని విధంగా "హజ్" కు వెళ్లే వారికోసం సొంత నిధులు రూ.లక్ష రూపాయలు చొప్పున ఇచ్చి 45 మందిని హజ్‌కు పంపించడం జరిగింది. నియోజకవర్గంలో అన్ని ఊళ్ళలో పార్టీలు చూడకుండా సంక్షేమ పథకాలు అందించామని పేర్కొన్నారు. నియోజకవర్గంలో మా హయాంలో ఏ ఒక్క మైనార్టీ మీద దాడులు జరిగిన సంఘటనలు లేవు. ఏ ఒక్క గ్రామంలో నైనా మైనార్టీల మీద అత్యాచారాలు లేవు, గ్రామాల్లో ఫ్యాక్షన్ గొడవలు లేవు. నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉండేవారు. ఈ వైసీపీ పార్టీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి గెలిచిన మూడున్నర ఏళ్ల లోపే మైనార్టీల మీద దాడులు, గ్రామాల్లో ఫ్యాక్షన్ గొడవలు, మైనార్టీ బాలికలపై అత్యాచారాలు, వైసీపీ వారి మైనింగ్ దాహానికి పసికందులు ప్రాణాలు కోల్పోవడం జరుగుతున్నాయి. సంక్షేమ పరంగా ఎవరినీ ఆదుకున్న దాఖలాలు లేవు. 80% పూర్తయిన షాది ఖానాలు గానీ, గృహాలు గానీ పూర్తి చేసిన సంఘటనలు లేవు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ఏ ఒక్కరికి రుణాలు ఇచ్చిన పాపాన పోలేదని యరపతినేని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ హయాంలోనే మైనార్టీల సంక్షేమం



పెనమలూరు (చైతన్యరథం) నవంబరు 15: ఉయ్యూరు రూరల్ మండలం, పెద్దఓగిరాల గ్రామం నందు గత మూడున్నరేళ్ళ జగన్ మోహన్ రెడ్డి దోపిడి పాలనకు వ్యతిరేకంగా బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దఓగిరాల గ్రామ పార్టీ అధ్యక్షులు చాగంటి పోతిరెడ్డి, ఉయ్యూరు మండల పార్టీ అధ్యక్షులు వెనిగళ్ళ వెంకట కుటుంబరావు, మచిలీపట్నం పార్లమెంట్ జిల్లా తెలుగుయువత అధ్యక్షులు దండమూడి చౌదరి, స్థానిక పార్టీ నేతలు భీమవరపు పిచ్చిరెడ్డి, జంపాన గురునాథరావు, పులి విజయ్, మండవ జయదేవ్, పండ్రాజు చిరంజీవి, మన్నే శ్రీనివాస్, షేక్ సలీం, మాచిన శ్రీనివాసరావు తదితరాలు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇళ్లు కేటాయించాలి

● దేవినేని ఉమా ఆధ్వర్యంలో నిరసన



మైలవరం (చైతన్యరథం) నవంబరు 15: అర్హులైన పేదలందరికి వెంటనే టిడ్కో ఇళ్లు కేటాయించాలని మాజీ మంత్రి, నియోజకవర్గ టీడీపీ నేత దేవినేని ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం లబ్ధిదారులతో కలిసి ఆందోళన వ్యక్తం చేసిన ఆయన మాట్లాడుతూ... అర్హులైన పేదలందరూ కొన్ని సంవత్సరాలు పోరాటాలు చేస్తే 136 కోట్లతో జక్కంపూడి కాలనీలో చంద్రబాబు నాయుడు టీడీపీ హయాంలో ఇళ్లు కట్టించారు. ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యత ఎన్నుకోబడిన ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులపై ఉందని, ఇళ్లు కట్టించి ఇస్తామని స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందారు.. పుస్తకాలు పంచారు మూడేళ్లుగా ఒక్క ఇల్లు ఇచ్చిన పాపాన పోగా కలర్ పుస్తకాలు మిగిలాయి అని ఎద్దేవా చేశారు. సెంటు పట్టా పథకంతో వేల కోట్లు దోచుకున్నారని అన్నారు. ఇచ్చిన హామీ నెరవేర్చే దమ్ము లేక పేదల ఇళ్లకు దుమ్ము పట్టించారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లను ఇవ్వాలని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అధికారులు కళ్ళ తెరిపించడానికి నిరసన దీక్ష చేపట్టా. ఇళ్ళ ఆక్రమించుకుంటామనుకుని పోలీసులను పెట్టారు ..! తప్పుడు పనులు చేయొద్దు పేదవాడి ఆగ్రహానికి గురికావద్దు. పేదల కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలబడాలి అధికారులు పట్టించుకోక గెలిచినవాడు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోతే ఎలా? గెలిచినవాడు మదంతో అహంకారంతో ఎలా ఓట్లు వేయించుకోవాలో నాకు తెలుసు అని మాట్లాడుతున్నాడు. బస్సులో ముస్లిం మహిళలు, ఆడకూతుళ్ళు నాతో మాట్లాడిన మాటలు నన్ను కదిలించాయి అందుకే 23 రోజులుగా కాలనీలో పర్యటించి వారి సమస్యలు తెలుసుకుని ఈరోజు ఈ నిరసన దీక్షకు సిద్ధమయ్యా. చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు వెంటనే పూర్తిచేసి, గోదావరి నీళ్లు చెరువులకు అందించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ నాలుగో వారంలో జి.కొండూరు మండల కేంద్రంలో నిరసన దీక్ష చేస్తా. డిసెంబర్‌లో నియోజకవర్గంలో వందల కిలోమీటర్లు పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# ప్రజలపై జగన్‌రెడ్డి బాదుడే బాదుడు

● బొండా ఉమామహేశ్వరరావు



విజయవాడ (చైతన్యరథం) నవంబరు 15: 61వ డివిజన్ రవీంద్ర థియేటర్ వద్ద నుండి పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర ధరలపై బాదుడే - బాదుడు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొండా ఉమా ఇంటింటికీ తిరిగి జగన్‌రెడ్డి అసమర్థ పాలన గురించి అన్ని రకాల నిత్యవసర ధరలను పెంచి ప్రజలపై పెంచిన భారాన్ని ప్రజలకు గుర్తుచేస్తూ జగన్ రెడ్డి వీర బాదుడే బాదుడు గురించి ప్రజలకు వివరించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్‌రెడ్డి పాలన వల్ల పేదల జీవితాలు తల్లకిందులైయ్యాయని అన్నారు. పప్పు, ఉప్పు, నిత్యావసర ధరలు అన్ని ఆకాశాన్ని అంటుతున్నాయని, అయినా ముఖ్యమంత్రికి చలనం లేదన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ప్రశాంతంగా బతికిన పేదలు ఈనాడు నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి... అధికారంలోకి వచ్చాక ఆ విషయాన్ని మర్చిపోయారని, రైతుల్ని నట్టేట ముంచేశారని అన్నారు. వైసీపీ నేతలు ఇంటింటికీ వెళ్తుంటే ఎదురు తిరుగుతున్న ప్రజలు తెలుగుదేశం నేతలు వస్తుంటే స్వాగిస్తున్నారని అన్నారు. ఏ గడప తొక్కిన ఒక్క ఛాన్సు ఇచ్చి మోసపోయామని బాధపడుతున్న పరిస్థితి ఉందని తెలిపారు. త్వరలోనే ఈ ప్రభుత్వం దిగిపోవడం ఖాయమని, ప్రజలంతా ఏకపక్షంగా చంద్రబాబును గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నవనీత సాంబశివరావు, డివిజన్ ఇన్చార్జి శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షులు దాసరి దుర్గారావు (పెప్సీ), డివిజన్ సెక్రెటరీ అమ్మరావు, తెలుగు మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయశ్రీ, డివిజన్ మహిళా అధ్యక్షురాలు శివకుమారి, బీసీ నాయకులు అన్నా బత్తుల శ్రీను, యోజన శ్రీ నాయకులు చింతల దుర్గాప్రసాద్, డివిజన్ మైనార్టీ అధ్యక్షులు షరిఫ్, పగడాల వెంకటేశ్వరరావు ఆగస్టును షఫీ దుర్గారావు, చింతల రాజేష్ ,కంట రాజేషు, తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## అరాచకాలకు కేరాఫ్ వైసీపీ : నల్లమిల్లి

● ప్రజల్ని దోచుకుంటున్న అధికార పార్టీ నేతలు



అనపర్తి (చైతన్యరథం) నవంబరు 15: అనపర్తి నియోజకవర్గం బలభద్రపురం గ్రామం తోటపేట నందు వైసిపి నాయకుల అరాచకాలకు గురై ఆత్మహత్యయతన్నానికి పాల్పడి కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న కోటిపల్లి కామాక్షి, ఆమె కుమారుడు మురళీకృష్ణలను కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు, అనపర్తి మాజీ శాసనసభ్యులు నల్లమల్లి రామకృష్ణారెడ్డిలు మంగళవారం పరామర్శించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాము అండగా ఉ ంటామని ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. వైసీపీ ప్రభుత్వంలో ఊరికో గుండా తయారై ప్రజల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారని, వైసీపీ నేతల ఆగడాలకు అధికారులు సైతం వంత పాడటం బాధాకరమని రామకృష్ణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ వేధింపులకు మైనార్టీ కుటుంబం బలి

● బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాలవ శ్రీనివాసులు



రాయదుర్గం (చైతన్యరథం) నవంబరు 15: రాయదుర్గం: ప్రజలను రక్షించాల్సిన పోలీసులే అమాయకులను వేధించి, వారి మరణాలకు కారకులవుతున్నారని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో కాలవ శ్రీనివాసులు తీవ్రంగా మండిపడ్డారు. కనేకల్లు పోలీసు హెడ్ కానిస్టేబుల్ రఘునాథ రెడ్డి వేధింపులు తాళలేక బొమ్మణహల్ మండలం, ఉంతకల్లు గ్రామానికి చెందిన ఓ మైనార్టీ కుటుంబం బలైపోయిందన్నారు. మంగళవారం ఆయన టీడీపీ మైనార్టీ ప్రతినిధులు, మండల నాయకులతో కలిసి బళ్లారిలో చికిత్స పొందుతూ, మరణించిన షేకున్ బీ, మన్సూర్ బాషా మృతదేహాలను సందర్శించి, నివాళులు అర్పించారు. కనేకల్లు హెడ్ కానిస్టేబుల్ రఘునాథరెడ్డి తీవ్రంగా భయపెట్టడం వల్లే తమ కుటుంబం ఆత్మహత్యకు పాల్పడిందని మన్సూర్ అన్న మహబూబ్ బాషా ఆరోపించారు. మన్సూర్, హసీనా దంపతుల మధ్య ఏర్పడిన మనస్పర్థల వల్ల భార్య హసీనా కనేకల్లు పోలీసులకు ఫిర్యాదు చేసిందన్నారు. కనేకల్లులో హసీనా బంధువుల ఇంటికిమన్సూర్ బాషా అతని తండ్రిని పిలిపించిన హెడ్ కానిస్టేబుల్ రఘునాథ రెడ్డి అక్కడ దుర్భాషలాడి, వారిని విచక్షణ రహితంగా కొట్టాడన్నారు. తరువాత కూడా రఘునాథరెడ్డి వేధించడం వల్లే తమ కుటుంబం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిందని మన్సూర్ అన్న మహబూబ్ బాషా తెలిపాడు. తన అధికార మదంతో అన్యాయంగా ఒక కుటుంబాన్ని హెడ్ కానిస్టేబుల్ రఘునాథరెడ్డి బలి తీసుకొన్నాడని కాలవ మండిపడ్డారు. దాదాపు అయిదు రోజులుగా బళ్లారి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నిరుపేద మైనార్టీ కుటుంబంలో ఇద్దరు చనిపోతే ఇంతవరకు మరణ వాంగ్మూలాన్ని పోలీసులు ఎందుకు తీసుకోలేదని కాలవ ప్రశ్నించారు. రెండు నిండు ప్రాణాలను బలితీసుకొన్న హెడ్ కానిస్టేబుల్ ను పోలీసు వ్యవస్థ రక్షించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇప్పటికైన జిల్లా ఎస్పీ స్పందించి జరిగిన సంఘటనపై నిష్పక్షపాతంగా రాయదుర్గం పోలీసులతో సంబంధం లేకుండా, సమగ్ర విచారణ జరిపించాడానికి ప్రత్యేక ఉ న్నతాధికారిని నియమించాలని కోరారు. జరిగిన వాస్తవాలను తెలుసుకొని అన్యాయంగా రెండు నిండు ప్రాణాలను బలిగొన్న హెడ్ కానిస్టేబుల్ రఘునాథరెడ్డిపై హత్య కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే బాధితుల పక్షాన నిలబడి ఎంత దూరమైన వెళ్లి పోరాడటానికి సిద్ధంగా ఉన్నామని కాలవ శ్రీనివాసులు హెచ్చరించారు. నిరు పేద ముస్లిం కుటుంబం ఆత్మహత్యలకు కారకుడు అయిన రఘునాథరెడ్డిని రక్షిస్తున్న పోలీసు అధికారులను శిక్షించి కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని జిల్లా ఎస్పీని కోరారు. ఇప్పటికి అయిన పోలీసు ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని న్యాయం చేయాలని, అలాగే ప్రభుత్వం కూడా స్పందించి ముస్లిమ్ కుటుంబానికి రూ. 25 లక్షలు నష్టపరిహారం అందించాలని కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు.

## కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో ఆర్‌టీఎస్ అవగాహన సదస్సు



మచిలీపట్నం (చైతన్యరథం) నవంబరు 15: వచ్చే ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. మచిలీపట్నంలో టీడీపీ శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్‌టీఎస్ అవగాహన సదస్సులో రవీంద్ర పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. అనంతరం శ్రేణులకు ఆర్‌టీఎస్ ప్రోగ్రామ్ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ల జగన్నాధరావు, మండల పార్టీ నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జ్‌లు పాల్గొన్నారు.

## దెందులూరులో చింతమనేని ఆధ్వర్యంలో బాదుడే బాదుడు




దెందులూరు (చైతన్యరథం) నవంబరు 15: దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం వడ్డిగూడెం గ్రామములో చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై రూపొందించిన కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... జగన్‌రెడ్డి పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా పేదలపై ధరల భారంతో పాటు, పన్నుల బాదుడుతో ప్రజల్ని పీక్కుతింటున్నారని అన్నారు. దెందులూరు నియోజకవర్గం అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమే సీసీ రోడ్లు, ప్రధాన రహదారులు వేసింది టిడిపి ప్రభుత్వమేనని, ఎన్టీఆర్ వైద్య సేవ పేరుతో అనేక పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించారని తెలిపారు. సీఎమ్ఆర్ఎఫ్, ఎల్‌వోసీ పథకాలతో హాస్పిటల్స్‌కి ఖర్చైన బిల్స్‌కి సహాయ నిధితో అనేక కోట్లు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అద్యక్షులు, లావేటి శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్ని పీక్కుతింటున్న జగన్‌రెడ్డి ప్రభుత్వం

● రైల్వేకోడూరులో కస్తూరి విశ్వనాథనాయుడు ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



రైల్వేకోడూరు (చైతన్యరథం) నవంబరు 15: అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం నందు రైల్వే కోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ కస్తూరి విశ్వనాథ నాయుడు ఆధ్వర్యంలో జాతీయ తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం నాడు రైల్వే కోడూరు మండలంలోని రెడ్డివారి పల్లి గ్రామపంచాయతీ నందు ఇంటింటికి తిరిగి బాదుడే బాదుడు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జితో పాటు రైల్వే కోడూరు నియోజకవర్గం స్థాయి నాయకులు రెడ్డివారిపల్లి గ్రామ కమిటీ సభ్యులు మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ కమిటీ సభ్యులు మహిళా నాయకురాళ్లు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగు మహిళ





తెలుగు మహిళ
మాట
మంతి

# మహిళ మదిలో మెదిలే ప్రశ్నలు

- పూటకో అత్యాచారం... దిశ చట్టం ఎక్కడ?
- తల్లికి, చెల్లికే రక్షణ లేదు... జగన్ పాలనలో పట్టపగలు మహిళకు రక్షణ ఉందా?
- ఆకాశాన్నంటిన గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు.. షాక్ కొడుతున్న కరెంట్ బిల్లు.. వైసిపి బాదుడే బాదుడు కి ఫుల్ స్టాప్ లేదా?
- చెత్త పై పన్నేసి కట్టక పోతే పెన్షన్, రేషన్ కట్ చేస్తామంటూ బెదిరించడం రాక్షస పాలన కాదా?
- అమ్మ ఒడి ని అర్ధ ఒడి చేసారు.. సదుపాయాల పేరుతో అమ్మఒడి లో కోతలు సబబేనా?
- 45 ఏళ్లకే ఆసరా అన్నారు... ఇచ్చారా?
- డ్వాక్రా సంఘాలకు ఇస్తానన్న వడ్డీ లేని రుణాలు ఇచ్చారా? స్త్రీ నిధి డబ్బు పక్కదారి పట్టించింది వాస్తవం కాదా?
- మద్యపాన నిషేధం పై మాట మార్చి.. మడమ తిప్పింది ఎవరు?
- విషం కంటే ప్రమాదమైన జే బ్రాండ్ మద్యాన్ని అమ్ముతూ మహిళల మెడలో పుస్తెలు తెంపేస్తుంది జగన్ రెడ్డి కాదా?



**మన గొంతు.**
**మన వేదిక..**
**కదిలిరండి...**

# సాహసాలతో సావాసం, మూర్తీభవించిన మంచితనం

## సూపర్ స్టార్ కృష్ణ గారికి కన్నీటి నివాళులు

